ప్రజాశక్తి

మంగళవారం 23 జనవరి 2024 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

తాడేపల్లిలో ప్రజాసంఘాల నాయకులను అరెస్టు చేస్తున్న పోలీసులు

కాజ టోల్‌గేట్ వద్ద అరెస్టులు

సత్తెనపల్లి పోలీస్‌స్టేషన్‌లో అరెస్టయిన అంగన్వాడీలు

ఎక్కడికక్కడ నిర్బంధం

పోలీసుస్టేషన్లకు అంగన్‌వాడీల తరలింపు

ఆదివారం రాత్రి నుండే ముందస్తు అదుపులోకి తీసుకున్న పోలీసులు

ప్రజాశక్తి-గుంటూరు

అంగన్‌వాడీల చలో విజయవాడ కార్యక్రమంపై ప్రభుత్వం తీవ్ర నిర్బంధం ప్రయోగించింది. విజయవాడ వెళుతున్న అంగన్‌వాడీలను ఎక్కడికక్కడ అరెస్ట్‌లు చేశారు. తిరుపతి నుండి వచ్చిన అంగన్వాడీలు దాదాపు 200 మందిని పోలీసులు అదుపులోకి తీసుకొని స్థానిక పోలీస్ కల్యాణ మండపంలో ఉంచారు. పల్నాడు జిల్లా మాచర్ల అంగన్వాడీలను కొత్తపేట పోలీస్ స్టేషన్, గుంటూరు ప్రాజెక్ట్ అంగన్వాడీలను నగరంపాలెం పోలీస్ స్టేషన్‌లో, పొదిలికి చెందిన అంగన్‌వాడీలను నల్లపాడు పోలీసు స్టేషన్‌లో నిర్బంధించారు. సోమవారం ఆయా స్టేషన్లలో ఉన్న అంగన్‌వాడీలను సిఐటియు, ప్రజా సంఘాల నాయకులు పరామర్శించారు. కోటి సంతకాలతో తమ సమస్యలు సిఎం జగన్మోహన్‌రెడ్డికి చెప్పుకుందాని వెళుతున్న వారిని అప్రజాస్వామికంగా నిర్బంధించటం తగదని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కె.శ్రీనివాసరావు అన్నారు. అర్ధరాత్రి నిర్బంధించారని, వారికి సరైన సదుపాయాలు గానీ, ఆహారం కూడా ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంగన్‌వాడీలను పరమర్శించిన వారిలో ఐద్వా జిల్లా కార్యదర్శి ఎల్.అరుణ, నగర కార్యదర్శి ఎ.కల్యాణి, సిఐటియు నాయకులు ఎ.నికల్సన్, సుబ్బారాయుడు, ఆవాజ్ జిల్లా, నగర నాయకులు ఎస్‌కె బాష, సైదా, కార్తీక్ తదితరులున్నారు.

నిర్బంధం ఇలా..

చలో విజయవాడ కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు గుంటూరు, పల్నాడు జిల్లాల్లో పోలీసులు సోమవారం తెల్లవారుజాము నుంచే అరెస్టులు కొనసాగించారు. ఆందోళనలకు మద్దతు తెలుపుతున్న సిఐటియు, సిపిఎం, రైతు సంఘాల నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టులు చేశారు. తెనాలిలో రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ములకా శివసాంబిరెడ్డి, షేక్ హుస్సేన్‌వలి, అంగన్వాడీ కార్యకర్తలు దుర్గ, రమాదేవి, విజయలక్ష్మి,

2లో

అరెస్టులు అప్రజాస్వామికం

ప్రజాశక్తి-గుంటూరు

ప్రజలు అంగన్‌వాడీల సమ్మెకు మద్దతు తెలియజేస్తూ చేసిన కోటి సంతకాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని చలో విజయవాడకు పిలుపునిస్తే ప్రభుత్వం అంగన్‌వాడీలపై అప్రజాస్వామికంగా తీవ్ర నిర్బంధం ప్రయోగించటం దుర్మార్గమని సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు అన్నారు. అంగన్‌వాడీల అరెస్టులను నిరశిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం స్థానిక శంకర్‌విలాస్

2లో

మహిళా ఓటర్లే అధికం

- ఉమ్మడి జిల్లాలో మంగళగిరిలో అత్యధిక ఓటర్లు
- గుంటూరు జిల్లాలో పురుషులు : 8,55,262 మంది, మహిళలు 9,13,852 మంది
- పల్నాడు జిల్లాలో పురుషులు 8,37,200 మంది, మహిళలు 8,75,433 మంది
- తుదిజాబితాను విడుదల చేసిన కలెక్టర్లు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు గుంటూరు, పల్నాడు జిల్లాలో రూపొందించిన తుది ఓటర్ల జాబితాలను అధికారులు సోమవారం విడుదల చేశారు. గుంటూరు లోక్‌సభ పరిధిలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో 17,72,022తో ఓటర్ల తుది

2లో

తుది ఓటర్ల జాబితాల వివరాలు నియోజకవర్గాల వారీగా ఇలా ఉన్నాయి

నియోజకవర్గం	పురుషులు	మహిళలు	థర్డ్‌జండర్	ఇతరులు	మొత్తం
తాడికొండ	98,883	106026	6	273	205188
మంగళగిరి	137938	148444	19	199	286600
పొన్నూరు	108187	117096	14	567	225864
తెనాలి	127603	136795	38	458	264894
ప్రత్తిపాడు	127634	136494	28	363	264519
గుంటూరు వెస్టు	133876	140915	47	591	275429
గుంటూరు ఈస్టు	121141	128082	39	166	249428
పెదకూరపాడు	112021	116897	18	000	228936
చిలకలూరిపేట	107438	116934	49	000	224421
నరసరావుపేట	111756	117748	29	000	229533
సత్తెనపల్లి	117108	121955	14	000	239077
వినుకొండ	129520	130764	22	000	260306
గురజాల	132131	139104	42	000	271277
మాచర్ల	127226	132031	22	000	259279
వేమూరు	94875	100872	9	000	195756
రేపల్లె	111071	115475	20	000	226566
బాపట్ల	91309	96409	6	000	187724

లెనిన్ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న వెంకట్రావు, సిఎస్ఆర్ ప్రసాద్ తదితరులు

ప్రపంచ మార్గదర్శకుడు లెనిన్

మార్క్సిస్టు మాసపత్రిక సంపాదకులు వెంకట్రావు

ప్రజాశక్తి-గుంటూరు

ప్రపంచ వ్యాప్తంగా మితవాదం, పాసిజం పెరుగుతున్న తరుణంలో సోషలిస్టు సమాజం కోసం కృషి చేస్తున్న వామపక్ష, అభ్యుదయ వాదులు లెనిన్‌ను మరింత అధ్యయనం చేయాలని మార్క్సిస్టు మాసపత్రిక సంపాదకులు ఎస్.వెంకట్రావు అన్నారు. లెనిన్ రష్యాకే కాక ప్రపంచ మార్గదర్శకుడన్నారు. రష్యా విప్లవ మార్గదర్శకుడు లెనిన్ శతవర్ధంతి సందర్భంగా ప్రజాశక్తి, సాహితీ స్రవంతి సంయుక్తంగా స్థానిక బ్రాడీపేటలోని పిఎల్.రావు భవన్‌లో సోమవారం 'విప్లవ సారధి లెనిన్- జీవితం-కృషి' పుస్తకాన్ని వెంకట్రావు ఆవిష్కరించారు. లెనిన్ క్యాలెండర్‌ను విరసం నాయకులు సిఎస్ఆర్ ప్రసాద్

2లో

27 నుంచి రైతుల ప్రత్యామ్నాయ ప్లాట్లకు మూడవ విడత ఈ - లాటరీ

పరిహారం కోసం హైవే పనుల అడ్డగింత

2లో

పరిహారం కోసం హైవే పనుల అడ్డగింత

ప్రజాశక్తి - రెంటచింతల

నేషనల్ హైవే 167 ఏడి రహదారి పనులను నిలిపివేయాలని రైతులు సోమవారం ఆందోళనకు దిగారు. దాచేపల్లి నుండి మాచర్ల వరకు రూ.232 కోట్లతో 43 కిలోమీటర్ల మేర జాతీయ రహదారుల పనులు జరుగుతున్నాయి. రహదారి ఏర్పాటు నిమిత్తం భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లింపులో అన్యాయం జరిగిందని రైతులు ఆందోళన చేపట్టారు. మొదట ఎకరాకు రూ.9.5 లక్షలిచ్చారని, అయితే మార్కెట్ ధర రూ.12 లక్షల వరకూ ఉందని, ఆ ధరనే పరిహారంగా చెల్లించాలని రైతులు కోరుతున్నారు. ఈ మేరకు రెంటచింతలలోని చిన్నకాల్వ వద్ద జరుగుతున్న పనులను అడ్డుకున్నారు. ఇది తెలిసిన పోలీసులు అక్కడికి వెళ్లి రైతులతో మాట్లాడారు. తహశీల్దార్ కార్యాలయంలో అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించుకోవాలని నచ్చజెప్పారు. అధికారులతో చర్చల్లో పరిహారం అంశంతోపాటు నీటి సమస్యనూ రైతులు ప్రస్తావించారు. రహదారి నిర్మాణంతో రోడ్డుకు ఇరువైపులా పొలాలకు నీరు వచ్చే అవకాశం లేదని, అక్కడ కల్వర్టు నిర్మించాలని ఆర్ఐ కాంతారావును కోరారు.



మాట్లాడుతున్న విజయసాయిరెడ్డి

మంగళగిరిలో మళ్లీ గెలవాలి

నాయకులు, కార్యకర్తలతో వైసిపి రీజనల్ కో-ఆర్డినేటర్ విజయసాయిరెడ్డి

ప్రజాశక్తి-గుంటూరుజిల్లా ప్రతినిధి

ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేయడంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి దేశంలోనే ఆంధ్రప్రదేశ్ ను అగ్రస్థానంలో నిలబెట్టారని వైసిపి ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి అన్నారు. తాడేపల్లిలో సోమవారం పార్టీ కేంద్ర కార్యాలయంలో మంగళగిరి నియోజకవర్గ పార్టీ కార్యకర్తలు నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పార్టీ నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలను అడిగితెలుసుకున్నారు. గతరెండు విడుతలుగా మంగళగిరిలో వైసిపి గెలుస్తుందని,మూడో సారికూడా గెలవాలన్నారు. ఈ నియోజకవర్గంలో టిడిపి అభ్యర్థి గెలుపు కోసం కుట్రలు చేయడంతో పాటు, విష ప్రచారాలు మొదలుపెట్టారని దీనిని దీటుగా ఎదుర్కోవాల్సిన బాధ్యత పార్టీ నాయకులు, కార్యకర్తల మీద ఉందని ఆయన చెప్పారు. నియోజకవర్గంలో పెద్ద ఎత్తన సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు అమలు అయ్యాయని తెలిపారు. ఎన్నికల నోటిఫికేషన్ రాక ముందే పార్టీ, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా పార్టీ ప్రణాళికలను తయారు చెస్తోందని ఆయన చెప్పారు. బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు ఈ నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలివచ్చారని, అందుకు కతజ్ఞతలు తెలియజేస్తున్నానని ఆయన అన్నారు. మంగళగిరి నియోజకవర్గంలో ఈ పది రోజుల్లో సామాజిక సాధికార బస్సు యాత్రను నిర్వహించడానికి పార్టీ నిర్ణయం తీసుకుందని దీనిని విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపు నిచ్చారు...ఈ సమావేశానికి మంగళగిరి నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త గంజి చిరంజీవి,పార్టీ రీజనల్ కోఆర్డినేటర్,ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్, ఎమ్మెల్సీ మురగుడు హనుమంతరావు,దుగ్గిరాల జడ్పిటిసి దానబోయిన సంతోష్ కపారాణి,ఎంపిపి మేకతోటి అరుణ,నియోజకవర్గ పరిశీలకుడు రాపాక శ్రీనివాస్,పార్టీ నాయకులు దొంతిరెడ్డి వేమారెడ్డి, వేణుగోపాలరెడ్డి, చిల్లపల్లి మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

27 నుంచి రైతుల ప్రత్యామ్నయ ప్లాట్లకు మూడవ విడత ఈ - లాటరీ

ప్రజాశక్తి-గుంటూరుజిల్లా ప్రతినిధి

రాజధాని ప్రాంతంలో సిఆర్‌డిఏ కి భూములు ఇచ్చిన రైతులకు ఇప్పటికే అప్పగించిన నివేశన, వాణిజ్య స్థలాలు భూ సేకరణలో ఉండటంవల్ల ప్రత్యామ్నాయం ప్లాట్లు కేటాయిస్తున్నట్లు కమిషనర్ వివేక్ యాదవ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రత్యామ్నాయ ప్లాట్లు పొందేందుకు భూ యజమానులకు ఈనెల 27వ తేదీ నుంచి ఫిబ్రవరి 3వ తేదీ వరకు మూడవ విడత ఈ - లాటరీని గ్రామాల వారీగా విజయవాడ సిఆర్‌డిఏ కార్యాలయంలో లాటరీద్వారా తీయనున్నట్టు తెలిపారు.కొన్ని ప్లాట్లు భూ సేకరణ పూర్తికాని భూమిలో ఉన్నట్లుగా గుర్తించి రైతులకు ప్రత్యామ్నాయ ప్లాట్లు పొందాలని నోటీసులు జారీ చేశామన్నారు. తొలి విడత ఈ - లాటరీలో 44 మందికి గత డిసెంబరు 15న ప్లాటు కేటాయింపు పత్రాలు అందించామన్నారు. రెండవ విడత ఈనెల 5వ తేదీన ఈ - లాటరీలో తీసిన 48 మంది రైతులకు 51 ప్లాట్లు అందచేశామన్నారు. గతంలో జరిగిన పొరబాట్లను సరిదిద్దేందుకు ప్రత్యామ్నాయ ప్లాట్లను కేటాయించే ప్రక్రియ వేగవంతం చేసేందుకు గాను ఏపీ సీఆర్డీఏకు ప్రొవిజినల్ అలార్ట్మెంట్ ఆర్డర్ లోని నిబంధన 3 ప్రకారం ప్రత్యామ్నాయ ప్లాట్లు కేటాయిస్తున్నట్టు తెలిపారు.

మూడవ విడత ఈ - లాటరీలో భూ యజమానులకు 27వ తేదీ నుంచి ఈ - లాటరీ కాంపిటెంట్ అథారిటీస్ నిర్వహిస్తారని స్పష్టం చేశారు. ఇప్పటికే సంబంధిత భూ యజమానులకు వ్యక్తిగతంగా కాంపిటెంట్ అథారిటీస్ ద్వారా సమాచారం అందించనున్నట్టు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు వారికి ప్రత్యామ్నాయ ప్లాట్లు కేటాయించుటకు ఆన్లైన్ ర్యాండమ్ సిస్టమ్ ద్వారా ఈ - లాటరీ తీస్తామన్నారు. గ్రామాల వారీగా ఈ - లాటరీ నిర్వహించినున్న తేదీలు ఇలాఉన్నాయి : ఐనవోలు ఈనెల 27న ఉదయం 11 గంటలకు, నేలపాడు ఉదయం : 11.30 గంటలకు, శాఖమూరు - మధ్యాహ్నం: 12 గంటలకు, తుళ్లూరు మధ్యాహ్నం 12.30 గంటలకు, అనంతవరం మధ్యాహ్నం 2.30 గంటలకు, కురగల్లు 29వ తేదీ సాయంత్రం 4 గంటలకు, నెక్కల్లు 30వతేదీ ఉదయం 11 గంటలకు, కష్ణాయపాలెం మధ్యాహ్నం: 12 గ.లకు, నిడమర్రు మధ్యాహ్నం: 2.30 గంటలకు, వెలగపూడి 31వతేదీ ఉదయం: 11 గంటలకు, ఉద్దండరాయనపాలెం మధ్యాహ్నం: 12.30 గంటలకు, మందడం ఫిబ్రవరి 1వతేదీ ఉదయం 11 గంటలకు, కొండమరాజపాలెం మధ్యాహ్నం: 12.30 గంటలకు, నవులూరు ఫిబ్రవరి 2వ తేదీ, ఉదయం: 11 గంటలకు, లింగాయపాలెం మధ్యాహ్నం: 2.30 గంటలకు, వెంకటపాలెం 3వ తేదీ ఉదయం 11 గంటలకు, రాయపూడి 3వ తేదీ మధ్యాహ్నం: 2.30 గంటలకు ఈ లాటరీ నిర్వహిస్తున్నట్టు కమిషనర్ తెలిపారు.

మహిళా ఓటర్లే అధికం

(మొదటి పేజీ తరువాయి)

జాబితాను ప్రచురించినట్టు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. వీరిలో 8,55,262 మంది పురుషులు, 9,13,852 మంది మహిళలు, 191 మంది థర్డ్ జండర్, 930 మంది ఓవర్సీస్ ఓటర్లు, 1787 సర్వీస్ ఓటర్లు ఉన్నారు. ఓటరు నమోదు నిష్పత్తి 730, లింగ నిష్పత్తి 1,069 ఉందన్నారు. మంగళగిరి నియోజకవర్గంలో అత్యధికంగా 2,86,600 మంది ఓటర్లతో ఉమ్మడి జిల్లాలోనే మొదటి స్థానంలో నిలిచింది.

పల్నాడు జిల్లాలో 17,12,829 మంది ఓటర్ల ఉన్నట్టు తుది జాబితాలను కలెక్టర్ శివశంకర్ ప్రకటించారు. వీరిలో 8,37,200 మంది పురుషులు, 8,75,433 మంది మహిళలు, 196 మంది థర్డ్ జెండర్ వారున్నారు. పల్నాడు జిల్లాలో గురజాల నియోజకవర్గంలో అత్యధికంగా 2,71,277 మందితో పెద్ద నియోజకవర్గంగా ఉంది. ఎన్నికల షెడ్యూలు విడుదల అనంతరం నామినేషన్ల పర్వం ప్రారంభం వరకు కొత్త ఓటర్ల నమోదుకు అవకాశంఉందని కలెక్టర్లు ప్రకటించారు.

పూర్తిగాపరిశీలించాం : కలెక్టర్ వేణుగోపాలరెడ్డి

గత డిసెంబరు 9వ తేదీ వరకు అందించిన క్లైయిమ్‌లను పరిష్కరించి తుది ఓటర్ల జాబితాను సిద్ధం చేశామన్నారు. మొత్తం పోలింగ్ కేంద్రాల పరిధిలో జిల్లాలోని 6,49,204 ఇళ్లలోని 17,22,064 ఓటర్లను ఇంటింటికి వెళ్లి పరిశీలించామన్నారు. 18,092 నూతన ఓట్లకు ఫారం 6 ధరఖాస్తులు, చనిపోయిన, డూప్లికేట్, పర్మినెంట్ అడ్రస్సు మార్పునకు 30,903 ఓట్లు 44,991 ఓటర్ల తప్పుల సరిచేసేందుకు కరెక్షన్లు, 18,141 ఓటర్లకు చిరునామా మార్పునకు దరఖాస్తుల చేయించి పరిష్కరించినట్లు తెలిపారు. పోలింగ్ స్టేషన్ల రేషనలైజేషన్‌కు సంబంధించి మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గంలో 5 నూతన పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశామన్నారు.

గుంటూరు జిల్లాలో పోలింగ్ స్టేషన్ల సంఖ్య 1879 నుంచి 1884కి పెరిగాయన్నారు. 18 నుంచి 19 సంవత్సరాల వయస్సున్న ఓటర్లు సంఖ్య 35,762కు పెరిగిందని, 21,363 మంది నూతన ఓటర్లు స్వీప్ కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పించి చేర్పించామని చెప్పారు. పలు రాజకీయ పార్టీలు 45,359 మంది ఓటర్లపై తెలిపిన అభ్యంతరాలను పరిశీలించి వాటిలో 30,862 మంది సాధారణ నివాసితులగా గుర్తించామన్నారు. మిగిలిన 6,088 మందిని తొలగించినట్లు తెలిపారు. జిల్లాలో విభిన్న ప్రతిభావంతుల ఓటర్లు 14,270 మందిని, 80 ఏళ్ల దాటిన వారు 31,800 మందిని గుర్తించామని చెప్పారు. ఒకే డోర్ నంబరుతో పది మందికి మించి ఓటర్లున్న 7,055 డోర్ నంబరులోని 1,04,172 ఓటర్లను పరిశీలించి 6,995 ఇంటి డోర్ నంబర్లను సరిచేశామని వివరించారు.

పల్నాడులో రాజకీయపార్టీల ప్రతినిధులకు ఓటర్ల జాబితాలను అందచేస్తున్న జిల్లా కలెక్టర్ శివశంకర్... గుంటూరులో తుది ఓటర్ల జాబితా వివరాలు వెల్లడిస్తున్న జిల్లా కలెక్టర్ వేణుగోపాలరెడ్డి

ఎక్కడికక్కడ నిర్బంధం

(మొదటి పేజీ తరువాయి)

శోభారాణి తదితరులను నిర్బంధించారు. తాడేపల్లి మండలం కుంచనపల్లి ప్రాతూరు రోడ్డు జాతీయ రహదారి వద్ద సోమవారం నిరసన తెలుపుతున్న సిపిఎం నాయకులను అరెస్టు చేసి మంగళగిరి స్టేషన్‌కు తరలించారు. ఈ క్రమంలో సిపిఎం కార్యకర్త మద్దూరి ఏసుదాసు చెవికి గాయమైంది. మంగళగిరిలో కార్మిక సంఘం నాయకులను వెళ్లకుండా సిఐటియు జిల్లా నాయకులు ఎస్ఎస్ చెంగయ్య, ఎఐటియుసి నాయకులు ఎ.ప్రభాకర్‌ను మంగళగిరి పట్టణ పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లారు. చిలకలూరిపేటలో కార్యకర్తలను బయటకు రానివ్వకుండా నిర్బంధంలో ఉంచారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మామిడికుదురుకు చెందిన అంగన్వాడీ కార్యకర్తలును అరెస్టు చేసి మంగళగిరికి తరలించారు. తెనాలి త్రీటౌన్ పోలీస్‌స్టేషన్లో సిపిఎం మండల కార్యదర్శి కె.బాబుప్రసాద్, సిఐటియు నాయకులు షేక్ హుస్సేన్‌వలి ని ఉంచారు. పొన్నూరు రూరల్ పోలీస్‌స్టేషన్‌లో సిఐటియు నాయకులు ఎన్.రమేష్ బాబు, ఎంవి.సుకన్య, డి.పద్మజ. సిహెచ్ దుర్గ, డి.సుజాత, ఎన్.భవాని, నాగేంద్రమ్మ, ఎ.రామారావును నిర్బంధించారు. సత్తెనపల్లి రైల్వే స్టేషన్‌కు ఆటోలో వెలుతున్న అంగన్వాడీ కార్యకర్తలను పట్టణ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నందిగామ అడ్డరోడ్డు వద్ద తెల్లవారుజామున 4 గంటల నుండి పోలీసులు వాహనాలను తనిఖీ చేపట్టారు. సిఐటియు బెల్లంకొండ మండల కార్యదర్శి సిహెచ్ పుల్లారావుకు నోటీసులు జారీ చేశారు. చిత్తూరు జిల్లా నుంచి విజయవాడ వెళుతున్న అంగన్వాడీలను దాదాపు 180 మందిని గుంటూరు సమీపంలో ఆపి నగరంలోని పోలీస్ కల్యాణ మండపంలో ఉంచారు. విజయవాడ వెళుతున్న అంగన్వాడీలను కాజా టోల్ గేట్ వద్ద పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దశల వారీగా సుమారు 139 మందిని అదుపులోకి తీసుకుని గుంటూరు తరలించారు. ఆదివారం రాత్రి నుంచి ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) పల్నాడు జిల్లా అధ్యక్షులు కె.పి.మెటిల్డాదేవిని, సిఐటియు చిలకలూరిపేట మండల కన్వీనర్ పి.వెంకటేశ్వర్లును గృహ నిర్బధంలో ఉంచారు.

అరెస్టులు అప్రజాస్వామికం

(మొదటి పేజీ తరువాయి)

సెంటర్‌లో ప్రదర్శన చేశారు. రామారావు మాట్లాడుతూ అంగన్‌వాడీలు విజయవాడ వెళ్లకుండా ఎక్కడికక్కడ వాహనాలను అడ్డుకొని పోలీసు స్టేషన్లకు తరలించారని, వందల మందిని వివిధ కళ్యాణ మండపాల్లో ఉంచారని అన్నారు. రాజ్యాంగ కల్పించిన హక్కులను రాష్ట్ర ప్రభుత్వం హరిస్తోందని, ప్రతి ఒక్కరూ ఈ చర్యను ఖండించాలని కోరారు. సిపిఎం నగర కార్యదర్శి నళినీకాంత్ మాట్లాడుతూ అంగన్‌వాడీల ఉద్యమం పట్ల రాష్ట్ర ప్రభుత్వం అత్యంత కర్కశంగా వ్యవహరిస్తోందన్నారు. సమ్మె ప్రారంభం నుండి సమస్యలు సానుకూలంగా పరిష్కరించే పద్ధతి లేకుండా సమ్మెను విచ్ఛిన్నం చేయాలనే రకరకాలుగా ప్రయత్నిస్తోందన్నారు. మహిళలని కూడా చూడకుండా మొండిగా వ్యవహరిస్తోందని విమర్శించారు. అంగన్వాడీల సమస్యలను పరిష్కరించకుంటే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఇ.అప్పారావు, ఎంఎ చిష్టి, ఎల్.అరుణ, కె.శ్రీనివాసరావు, ఎ.నికల్సన్, ఎ.కల్యాణి, ఖాశీం షహీద్, సైదా, కార్తీక్, బాష పాల్గొన్నారు.

ప్రపంచ మార్గదర్శకుడు లెనిన్

(మొదటి పేజీ తరువాయి)

ఆవిష్కరించారు. తొలుత లెనిన్ చిత్రపటానికి ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ పాపినేని శివశంకర్ పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం వివికె.సురేష్ అధ్యక్షతన జరిగిన సభలో వెంకట్రావు మాట్లాడుతూ లెనిన్ స్ఫూర్తితో ప్రస్తుతం దేశంలో సమకాలీన పరిస్థితుల్ని సక్రమంగా అర్థం చేసుకొని, మార్క్సిస్టు సిద్ధాంతాన్ని జోడించి సోషలిస్టు విప్లవం తీసుకురావటానికి ఉన్న మార్గాలను అధ్యయనం చేయాలన్నారు. రష్యాలో మాదిరిగా భారతదేశంలో ప్రజాతంత్ర విప్లవం రాకుండా, సోషలిస్టు విప్లవం సాధ్యం కాదని చెప్పారు. మార్క్సిజాన్ని తాజాపర్చడం ద్వారా లెనిన్ రష్యాకే కాక ప్రపంచం మొత్తానికి మార్గనిర్దేశం చేశారన్నారు. సిఎస్ఆర్ ప్రసాద్ మాట్లాడుతూ లెనిన్ వ్యూహరక్త, తత్వవేత్తే కాక గొప్ప సాహితీ వేత్త అని, ఆచరణవాది అన్నారు. మార్క్సిజం పట్ల తప్పుడు భావన ప్రజల్లో కల్పించటానికి సిఐఎ, ఎఫ్‌బిఎ వంటి సంస్థలు పెద్ద ఎత్తున కృషి చేస్తూనే ఉన్నాయన్నారు. అభ్యుదయ వాదులు, వామపక్ష వాదులు భావజాల పున:అధ్యయనం చేయాలని సూచించారు. కార్యక్రమంలో రాజ్యాంగ పరిరక్షణ వేదిక జిల్లా అధ్యక్షులు ఎస్.హనుమంతరెడ్డి, అరసం నాయకులు శరత్, సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు, సిపిఐ (ఎఎంల్) రెడ్‌స్టార్ పొలిట్‌బ్యూరో సభ్యులు మన్నవ హరిప్రసాద్, సిపిఐ (ఎంఎల్) నాయకులు వేల్పూరి నరసింహారావు పాల్గొన్నారు.

గుర్తుతెలియని యువకుడి ఆత్మహత్య

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

గుర్తుతెలియని యువకుడు రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన సత్తెనపల్లి రైల్వేస్టేషన్ సమీపంలో సోమవారం చోటుచేసుకుంది. విశాఖపట్నం నుండి లింగంపల్లి వెళుతున్న జన్మభూమి ఎక్స్‌ప్రెస్ రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ మేరకు లోకో పైలెట్ స్టేషన్ మాస్టర్‌కు సమాచారం ఇచ్చారు. స్టేషన్ మాస్టర్ నడికూడి రైల్వే పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

రోడ్డు ప్రమాదంలో విద్యార్థి మృతి

ప్రజాశక్తి-ఈపూరు

వీర్ల రాజేష్ (ఫైల్ ఫొటో)

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన ఈపూరు-ముప్పాళ్ళ రోడ్డులో ఆంజనేయ స్వామి గుడి సమీపంలో సోమవారం జరిగింది. ముప్పాళ్ళకి చెందిన వీర్ల రాజేష్ (21) తన తల్లిని, వదినను ముప్పాళ్ళ క్రాస్ రోడ్డు వద్ద వదిలి పెట్టేందుకు ద్విచక్ర వాహనంపై వెళుతుండగా అదే మార్గంలో వెళుతున్న ఆటోను వెనుక నుండి ఢీకొట్టడంతో రాజేష్‌కు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని హుటాహుటిన సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటం, 108 అందుబాటులో లేకపోవడంతో వైద్యుల కారులో నరసరావుపేట ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో అతను మృతి చెందాడు. ఈ ప్రమాదంపై ఎటువంటి ఫిర్యాదు అందలేదని ఎస్ఐ మహమ్మద్ ఫిరోజ్ తెలిపారు. నరసరావుపేటలోని ఓ ప్రైవేట్ కాలేజీలో రాజేష్ డిప్లమో కోర్సు చదువుతున్నాడు.

నేడు అవగాహన సంస్థ ఆధ్వర్యంలో హాస్యవల్లరి

ప్రజాశక్తి- గుంటూరు

అవగాహన సంస్థ హాస్య ప్రియుల కోసం ప్రతినెలా నిర్వహిస్తున్న హాస్య వల్లరి - నవ్వు - నవ్వించు కార్యక్రమం మంగళవారం సాయంత్రం 6 గంటలకు అవగాహన కార్యాలయం లో నిర్వహించనున్నట్లు సంస్థ ఓ ప్రకటనలో పేర్కొంది. 'హాస్యమే దివ్యౌషధం' అన్న వైద్య రంగ ప్రముఖుల సలహా మేరకు జోక్స్, కామెడీ స్కిట్స్,హాస్య,వ్యంగ్య పాటలు, కవితలు, మిమిక్రీ ఇతర హాస్య సన్నివేశాలు తదితరాలతో హాజరైన వారు అలరిస్తారు.

ఈ నెల కార్య క్రమంలో ప్రత్యేకంగా పార్టీల ఫిరాయింపులు ఆయారాం,గయారాం ల పైనా,ప్రముఖులు - హాస్యాలు అంశంపై ప్రత్యేక హాస్య కార్య క్రమాలు, సినీ నటుడు రాజబాబు, బాపు, ముళ్ళపూడి హాస్యం గురించి వివరించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి హాస్య ప్రియు లందరూ హాజరవ్వాలని అవగాహనా సంస్థ విజ్ఞప్తి చేసింది.

నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

కన్సల్టెన్సీ ప్రతినిధులతో కలసి వెబ్ సైట్ ప్రారంభిస్తున్న పల్నాడు జాయింట్ కలెక్టర్ ఏ.శ్యాం ప్రసాద్

గ్రామీణ ప్రాంతం నుండి వెళ్లి తెలంగాణ రాష్ట్రంలో ఎంఎల్ఆర్ ఓవర్సీస్ కన్సల్టెన్సీ ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న రొంపిచర్లకు చెందిన యువకులు, కన్సల్టెన్సీ ప్రతినిధులు వెంగళరాజు లెనిన్ బాబు, కె.సతీష్, కె.రామాంజనేయులును జాయింట్ కలెక్టర్ ఎ.శ్యాం ప్రసాద్ అభినందించారు. సోమవారం స్పందన సమావేశ మందిరంలో ఎంఎల్ఆర్ ఓవర్సీస్ కన్సల్టెన్సీ వెబ్ సైట్‌ను జాయింట్ కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్యాంప్రసాద్ మాట్లాడుతూ అన్ని అర్హతలు ఉండి ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకునేందుకు సరైన అవగాహన లేని యువతను ప్రోత్సహించి ఉపాధి అవకాశాలు కల్పించాలని ఎంఎల్ఆర్ కన్సల్టెన్సీ ప్రతినిధులకు సూచించారు. కన్సల్టెన్సీ విధానాన్ని పూర్తి వాణిజ్య పరంగా కాకుండా అంకితభావంతో నిరుద్యోగ యువతకు దిశా నిర్దేశం చేయాలని సూచించారు.

కంపెనీ ప్రతినిధులు మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉందని, దేశాన్ని మార్చే శక్తి యువతకు ఉందని అన్నారు. మంచి ఆశయంతో తమ కన్సల్టెన్సీని ప్రారంభించామని, ఇప్పటికే ఎంతో మంది యువ తకు శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పనకు తమ వంతు కృషి చేశామన్నారు. నూతనంగా ఏర్పాటు చేసిన వెబ్‌సైట్ ను యువత సందర్శించి నూతన సాంకేతికను అందిపుచ్చుకుని, ఉపాధి అవకాశాలు దక్కించుకోవాలని కోరారు. ఇతర దేశాలలో విద్యార్థులు మంచి విద్యను అభ్యసించి ఉన్నత స్థానంలో నిలిచి పల్నాడు జిల్లాకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రధానంగా గ్రామీణ ప్రాంత విద్యార్థులు విదేశాలలో విద్య అభ్యసించడం కోసం తోడ్పాటు అందించడమే తమ కన్సల్టెన్సీ ముఖ్య ఉద్దేశమన్నారు.

కోల్డ్ స్టోరేజ్ పగలకొట్టేందుకు సన్నాహాలు

ప్రజాశక్తి-దుగ్గిరాల

గత నాలుగు రోజుల నుండి అగ్నిగుండంగా మండుతున్న కోల్డ్ స్టోరేజ్ ని ఆర్పేందుకు అగ్నిమాపక సిబ్బంది చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. గోడలెత్తు దాదాపు 60 మీటర్ల వరకు ఉండటంతో అగ్నిమాపక సిబ్బంది చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. దీంతో యాజమాన్యం అగ్నిమాపకదళ అధికారుల సహకారంతో కోల్డ్ స్టోరేజ్ గోడ ఒక ప్రక్క పగలగొట్టి ఆర్పేందుకు సన్నద్ధ మౌతుంది. పెద్ద పెద్ద ప్రోక్లైన్ల సహాయంతో కోల్డ్ స్టోరేజ్ ఉత్తరం వైపు గోడ పగలకొట్టాలని నిర్ణయించినట్లు తెలిసినది. మంగళవారం నుండి ఈ పనిని ప్రారంభించనున్నారు. అయితే, యజమాని ఆసుపత్రిలో ఉన్నందున ఎప్పుడూ ప్రారంభిస్తారనేది వేచి చూడాల్సి ఉంది. గత నాలుగు రోజులు నుండి ఇక్కడే ఉన్న ఎనిమిది అగ్నిమాపక వాహనాల్లో నాలుగింటిని తరలించారు. ఇంకా నాలుగు వాహనాలు ఇక్కడే ఉన్నాయి.

'వరికెపూడిశెల'కు నిధులు కేటాయించండి

అంబేద్కర్ విగ్రహం వద్ద ఆందోళన చేస్తున్న జై భీమ్ భారత్ నాయకులు

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

పల్నాడు ప్రజల చిరకాల స్వప్నమైన వరికపూడిశెల ఎత్తిపోతల ప్రాజెక్టు నిర్మాణానికి ప్రభుత్వం వెంటనే నిధులు కేటాయించి, పనులు ప్రారంభించాలని జై భీమ్ భారత్ పార్ట పల్నాడు జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సత్తెనపల్లి 8 వార్డులోని అంబేద్కర్ విగ్రహం వద్ద సోమవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నవంబర్ 5న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈ ప్రాజెక్టు శంకుస్థాపన చేసి అరవై ఏడు రోజులవుతున్నా నేటికీ నిధులు లేవని, పనులు ప్రారంభించ లేదని విమర్శించారు. తొలుత నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి 1996 మార్చి 5 న శిరిగిరిపాడులో శంకుస్థాపన చేశారన్నారు. 2008 జూన్ 6 న దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి వెల్దుర్తి మండలం గంగలకుంట వద్ద శంకుస్థాపన చేశారని ఆయన మరణంతో ప్రాజెక్టు అటకెక్కిందన్నారు. 2019 ఫిబ్రవరి 6వ తేదీన అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం జీవో నెంబర్104 ద్వారా వెల్దుర్తి మండలంలో 24,900 ఎకరాలకు నీరు అందించడానికి రూ.340 కోట్లు కేటాయించి ప్రాజెక్టు పనులకు అనుమతించారని వివరించారు. రెండు నెలల్లో ఎన్నికలు జరిగి ప్రభుత్వం మారిపోవడంతో పనులు నిలిచిపోయాయని, పర్యావరణ అనుమతులు వచ్చాయని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రెండు నెలల క్రితం శంకుస్థాపన చేశారని వివరించారు. 2024 సార్వత్రిక ఎన్నికలకు కేవలం ఇంకా రెండు మూడు నెలలు మాత్రమే సమయం ఉందని ఈ సమయంలోనే పనులు ప్రారంభిస్తారా గతంలో లాగే శంకుస్థాపనకే పరిమితం చేస్తారా అని ప్రశ్నించారు. తక్షణం నిధులు మంజూరు చేయాలని కోరుతూ అంబేద్కర్ విగ్రహానికి నాయకులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు ఎం. సుధాకర్ రావ్, నాయకులు ఎన్.గురవయ్య, వి.వెంకటేశ్వర్లు, జె. కమల్ కుమార్, కె.రాబర్ట్, బి. భాస్కరరావు పాల్గొన్నారు.

పట్టాదారు పుస్తకం పోయినది

గుంటూరుజిల్లా, తాడేపల్లి మండలం, తాడేపల్లి సుందరయ్య నగర్, డోర్ నెం. 12-1736 నివాసం శ్రీమతి కాలని నిర్మల భర్త : శ్రీనివాసరావు అనే నాకు సంబంధించిన పొన్నూరు మండలం, పచ్చల తాడిపర్రు గ్రామ కాపురస్తుడు, మా తండ్రిగారైన మొవ్వా రామమోహనరావు ద్వారా సంక్రమించిన వ్యవసాయ పట్టాదారు పాసు పుస్తకం పోయినది. పచ్చలతాడిపర్రు నుండి పొన్నూరు పట్టణం ఆటోస్టాండ్‌లో దిగి అచ్చట నుండి ఫొటోస్టాట్ సెంటర్‌కు వెళుచుండగా చేతిబ్యాగ్ పోయినది. దారిలో ఎంత వెదికినా దొరకలేదు. దొరికిన వారు ఈక్రింది అడ్రస్‌లో తెలుపగలరు. తగిన పారితోషికం ఇవ్వగలము.

ఇట్లు
కాలని నిర్మల, భర్త : శ్రీనివాసరావు,
సుందరయ్యనగర్, తాడేపల్లి మండలం.
సెల్ : 9642372460

పాసింగ్ సర్టిఫికెట్ పోయినది

నా పేరు దాసరి రవితేజ S/o దాసరి చిన్నయ్య తురకపాలెం గ్రామ నివాసితుడను. నేను చైనా దేశంలో ఎంబిబిఎస్ చదివాను. నా యొక్క స్క్రీనింగ్ టెస్ట్ పాసింగ్ సర్టిఫికెట్ తురకపాలెం గ్రామం నుండి ద్విచక్రవాహనంపై ముప్పాళ్ళ గ్రామం వచ్చి తిరిగి వెళ్ళుతుండగా మార్గం మధ్యలో ఎక్కడో పోయినది. ఎవరికైనా దొరికిన యెడల నాకు సమాచారం ఇవ్వగలరు లేదా నా ఫోన్ నెంబర్ 9392273658 కు సమాచారం ఇచ్చి అందజేయగలరనీ మనవి.

మిర్చి నిల్వలు

	బ్యాగులు
మిర్చి దిగుమతి	: 115,589
మిర్చి ఎగుమతి	: 104,121
మిర్చి నిల్వ	: 52,793

మిర్చి ధరలు

	రూపాయలలో
334	8,500 - 20,000
నెం.5	9,000 - 15,000
273	10,500 - 18,000
341	9,000 - 20,000
4884	11,000 -14,000
సూపర్ 10	10,000 -12,000
	నాన్ ఎసి
తేజ	8,000 - 21,000
బడిగి	9,000 - 21,000
దేవనూరు డీలక్స్	10,000 - 19,500
తాలుకాయలు	5,000 - 12,000

వాహనాలు తనిఖీ చేసిన పోలీసులు

నందిగామ అడ్డరోడ్డు వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చలో విజయవాడకు వెళుతున్న అంగన్వాడీ కార్యకర్తలను పోలీసులు అడ్డుకుంటున్నారు. సత్తెనపల్లి మండలం నందిగామ అడ్డరోడ్డు వద్ద పట్టణ పోలీసులు పోలీసులు వాహనాల తనిఖీలు చేపట్టారు. అంగన్వాడీ కార్యకర్తలు విజయవాడ వెళ్ళకుండా అడ్డుకునేందుకు పోలీసులు అడు గడుగునా తనిఖీలు చేశారు. సత్తెనపల్లి డిఎస్పీ బి.ఆదినారాయణ ఆధ్వర్యంలో పట్టణ సిఐ ప్రభాకర్ లు తెల్లవారుజామున నాలుగు గంటల నుండి తని ఖీలు చేశారు. బస్టాండ్, రైల్వేస్టేషన్‌లో పోలీసులు పహారా కాశారు. ఆర్టీసీ బస్సులు, ఆటో లను తనిఖీ చేసి అనుమానం వచ్చిన వారిని ప్రశ్నించారు.

బెజగం రవికుమార్‌కి 'పౌరాణిక నట కళారత్న'

ప్రజాశక్తి-సత్తెనపల్లి



సత్తెనపల్లి కి చెందిన ప్రముఖ రంగస్థలం నటులు బెజగం రవి కుమార్ కి లిటిల్ ఛాంప్స్ అకాడమీ ఆఫ్ ఇండియా వారి 'శ్రీకృష్ణ దేవ రాయ పౌరాణిక నట కళారత్న' పురస్కారం ప్రదానం చేశారు. ఒంగోలు లో ఆదివారం స్థానిక శర్మ జూనియర్ కాలేజీ ఆవరణలో లిటిల్ ఛాంప్స్ అకాడమీ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో శివ సాయి నాట్య మండలి విద్యార్థి విద్యార్థినులు కు,వివిధ రంగాలలో ప్రావీణ్యం గడించిన కళలు, గాయకులు, పురోహితులు, వైద్యులు మొదలగు వారిని దాదాపు 80 మందిని రిపబ్లిక్ డే పురస్కారాల పేరిట సత్కరించారు. పురస్కారాలను లిటిల్ ఛాంప్స్ అకాడమీ ఆఫ్ ఇండియా అధ్యక్షులు కొలకలూరి రవి బాబు, అకాడమీ సెక్రటరీ కె.బుచ్చేశ్వరరావు, శ్రీ శివ సాయి నాట్యాలయం ఫౌండర్ కె.పావని, చైతన్య నిర్వాహకులు నాజర్ అహ్మద్ ప్రదానం చేశారు. అత్యధికంగా పౌరాణిక పాత్రలు ధరించి రెండు రాష్ట్రాల స్థాయిలో ప్రేక్షకులను రంజింపచేసినందుకు గాను బెజగం రవి కుమార్ కి ఈ పురస్కారం ప్రదానం చేశారు. పురస్కరాల గ్రహీతకు బంగారు నంది, ప్రశంస పత్రం జ్ఞాపిక అందజేశారు. ఈ సందర్భంగా రవికుమార్‌కు సత్తెనపల్లి లో వివిధ కళా సంస్థల అధ్యక్షులు మిత్రులు, శ్రేయోభిలాషులు అభినందించారు.

Before The Honourable Deputy Registrar of Chits at Nellore
(Application for reference of a Dispute)
Dispute No. 76 of 2023

M/s. Sri Sai Anjana Chit Funds India Pvt., Ltd., Branch at Saraswathi Nagar, Dargamitta, Nellore City. Rep.by its Legal Officer, **Shaik Alli Babu,** Being authorized person ... Disputant.

Versus

1. **Potturi Venkata Madhusudhana Rao** and 6 Others ... Opponents.

Notice

To,
Opp-1. **Potturi Venkata Madhusudhana Rao,** S/o **Maheswara Siva Anjaneyulu,** Occ: Business., resident at D.No. 24-2-144, Near Muthyala Rao Petrol Bunk, R Agraharam-522004, Guntur Bazar, Guntur District.
Opp-2. **Dugani Venkata Ramana,** S/o **Gunnaiah,** Occ: Plant Attendant., Narla Tata Rao Thermal Power Station, Ibrahimpatnam-521456, Vijayawada, Krishna District., resident at D.No.5-40, Near Andra Bank Road, Ibrahimpatnam-521456, Vijayawada, Krishna District.
Opp-4. **Kasavajjala Naga Muni Sivarama Deekshitulu,** S/o **Chenchu Subbaiah,** Occ: Senior Assistant, JD Agriculture Department-522004, Guntur District., resident at D.No.4-5-4/8, Nava Bharath Nagar, 2nd Line Chandramouli Nagar-522004, Guntur District.
Opp-5. **Kothuri Koteswara Rao,** S/o **Rama Rao,** Occ: Senior Assistant, District Tribal Welfare Office - 522004, Guntur District., resident at D.No.26-29-23, 2nd Line, AT Agraharam-522004, Guntur District.
Opp-6. **Veera Geetha,** D/o **Venkateswara Rao,** Occ: House Wife, resident at D.No.9-7-34, Rail Pet, 4th Line, Kothapet-522647, Guntur District.

పై నెంబరున డిస్‌ప్యూటెంట్ మీ నుండి చిట్ బాకీ బ్యాలెన్స్ మొత్తం రాబట్టుకొనుటకు పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో కేసు దాఖలు చేసియున్నారు. సదరు కేసు లో మీకు నోటీసునిమిత్తం **తే30-01-2024ది**కి వాయిదా వేసియు న్నారు.కావున వాయిదా రోజు **ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయంగాగానీ లేదా వకీలు ద్వారాగానీ పైన తెలిపిన డిప్యూటీ రిజి స్ట్రార్ ఆఫ్‌చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

కాకి నాగరాజు, బి.ఎ., ఎల్.ఎల్.బి.,
డిస్‌ప్యూటెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.
సెల్: **96406 49847**

కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై

గణతంత్ర దినోత్సవం రోజున వాహనాలతో ప్రదర్శన

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి రైతులను, కార్మికులను మోసం చేస్తోందని, వారికిచ్చిన హామీలను విస్మరించడంతోపాటు ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని రైతు సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి ఏపూరి గోపాలరావు విమర్శించారు. ఈ విధానాలకు నిరసనగా ఈనెల 26న గణతంత్ర దినోత్సవ సందర్భంగా సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల ఐక్యవేదిక పిలుపు మేరకు పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటలో ట్రాక్టర్లు, ద్విచక్ర వాహనాలతో ర్యాలీ నిర్వహిస్తామని తెలిపారు. ఈ మేరకు పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణం పల్నాడు రోడ్డులోని సిపిఎం కార్యాలయంలో సోమవారం విలేకర్లతో మాట్లాడారు. బిజెపి ప్రభుత్వం దేశ సంపదను అంబాని, అదాని తదితర కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతోందని, ఇందుకోసం చట్టాలను ఇష్టారాజ్యంగా మారుస్తోందని, ప్రశ్నించిన వారిపై కేసులు, వేధింపులకు పాల్పడుతోందని మండిపడ్డారు. రాష్ట్రాల హక్కులను కాలరాస్తూ రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తోందన్నారు. మోడీ పాలనలో రైతులు, కార్మికులు అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకోవడం పెరిగిందని, పదేళ్ల బిజెపి పాలనలో 1.50 లక్షల మంది ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో రైతులు, కార్మికుల సమస్యలపై ర్యాలీ నిర్వహించనున్నట్లు చెప్పారు. స్వామినాథన్ కమిటీ సిఫార్సులు అమలు చేయాలని, మద్దతు ధరల చట్టం తేవాలని, కేరళ తరహా రుణ విమోచన చట్టం చేయాలని, లేబర్ కోడ్‌లు రద్దుచేసి కనీసం వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ఉపాధి హామీకి బడ్జెట్లో నిధులు పెంచి 200 రోజులు పని దినాలు కల్పించాలని, కనీస కూలి రూ.600 ఇవ్వాలని, ఆహార భద్రత చట్టాన్ని పటిష్ట పరచాలని, విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరణను నిలిపేయాలనే డిమాండ్లతో ప్రదర్శన ఉంటుందని, ప్రజలందరూ పాల్గొనాలని కోరారు.

నామినేషన్ ప్రక్రియ వరకూ

ఓట్ల నమోదుకు అవకాశం : కలెక్టర్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఎన్నికల నామిషన్ ప్రక్రియ వరకూ ఓటర్ల జాబితాలో చేర్పులు, మార్పులు ఉంటాయని, ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవచ్చని పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ అన్నారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణంలోని మున్సిపల్ అతిథి గృహంలో సోమవారం కలెక్టర్ విలేకర్లతో మాట్లాడారు. ప్రత్యేక సారాంశ సవరణ-2024 కార్యక్రమం ద్వారా 111178 నూతన ఓట్లు నమోదు చేయగా 103788 ఓట్లు తొలగించామని, అందులో మరణించినవారి ఓట్లు 60678, బదిలీ అయిన ఓట్లు 30907, పునరావతమైన ఓట్లు 12203 ఉన్నాయని తెలిపారు. వి.వి.ప్యాట్స్ 130 శాతం అందుబాటులో ఉంచామన్నారు. జిల్లాలోని 1926 పోలింగ్ కేంద్రాల్లో కనీస వసతులు కల్పించామన్నారు. 26083 మంది వికలాంగులు ఓటు హక్కు కలిగి ఉన్నారన్నారు. ప్రతి బుధవారం ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు ఎన్నికలకు సంబంధించి డయిల్ యువర్ కలెక్టర్ కార్యక్రమం జరుగుతుందని, 0864 -7252999 నంబర్‌కు సంప్రదించాలని సూచించారు.

గణతంత్ర వేడుకలపై అధికారులతో సమీక్ష

ఈనెల 26న నిర్వహించే గణతంత్ర దినోత్సవాలకు అవసరమైన ఏర్పాట్లన్నీ చేయాలని అధికారులను పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో వివిధ శాకల అధికారులతో కలెక్టర్ సోమవారం సమీక్షించారు. జిల్లా క్రీడా ప్రాంగణంలో నిర్వహించే పోలీస్ పెరేడ్‌కు అంతా సిద్ధం చేయాలన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు, స్టాళ్లు, శకటాల ఏర్పాటుపై సూచనలు చేశారు. ప్రశంసా పత్రాలకు అర్హుల పేర్లను బుధవారం సాయంత్రానికి డిఆర్‌ఒకు పంపించాలన్నారు. వేడుకల సమయంలో ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా చూడాలని పోలీసులకు సూచించారు.

సత్తెనపల్లి పోలీస్‌స్టేషన్‌లో అరెస్టయిన అంగన్వాడీలు, సిఐటియు నాయకులు, సిపిఎం సీనియర్ నాయకులు గద్దె చలమయ్య

జగనన్నకు చెబుదామంటే అరెస్టులా?

అంగన్వాడీల పట్ల ప్రభుత్వం తీరుకు నిరసన - 42వ రోజు కొనసాగిన సమ్మె

వినుకొండలో నిరసన తెలుపుతున్న సిపిఎం నాయకులు... విజయవాడలో అరెస్టయిన సిఐటియు నాయకులు బి.సూరిబాబు

ప్రజాశక్తి - సత్తెనపల్లి టౌన్

తమ సమస్యలను జగనన్నకు చెబుదామని విజయవాడకు బయలుదేరి వెళుతున్న అంగన్వాడీలను, వారికి సంఘీభావం తెలుపుతున్న సిపిఎం, మహిళా సంఘ నాయకులను పట్టణ పోలీసులు సోమవారం స్థానిక రైల్వేస్టేషన్‌లో ఉండగా వారిని బలవంతంగా పోలీస్‌స్టేషన్‌కు తరలించటం ఏమిటని సిపిఎం సీనియర్ నాయకులు గద్దె చలమయ్య తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగనన్నకు చెబుదాం అనే కార్యక్రమం బూటకమని, ప్రజల్ని మభ్య పెట్టేందుకే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని విమర్శించారు. అంగన్వాడీలు ప్రజాస్వామ్య యుతంగా 40 రోజులు పైగా సమ్మె చేస్తుంటే దాన్ని నిర్వీర్యం చేయడానికి ప్రభుత్వం అనేక కుయుక్తులు చేస్తోందని మండిపడ్డారు. అంగన్వాడీలపై ఈ ప్రభుత్వానికి అంత కక్ష ఎందుకని నిలదీశారు. ప్రజా ఉద్యమాలను అణచాలని చూస్తే ప్రజా ఉప్పెనలో ప్రభుత్వం కొట్టుకుపోతుందని హెచ్చరించారు. మహిళలను అరెస్ట్ చేసేటప్పుడు మహిళా పోలీసులు ఉండాలనే విచక్షణా ప్రభుత్వానికి లేదన్నారు. అంగన్వాడీల సమస్యలపై సిఎం స్పష్టమైన హామీనిచ్చేవరకూ ఆందోళన కొనసాగుతుందని, అవసరమైతే స్టేషన్లోనే ఉంటామని అంగన్వాడీలు ఉమాదేవి, డి.కుమారి చెప్పారు. అరెస్టయిన వారిలో అంగన్వాడీలు జి.ఉమ, పి.ప్రమీల, డి.వెంకట రమణ, శ్రీలక్ష్మి, రాజ్యలక్ష్మి, రోజ్‌మేరి, మరియమ్మ, ముప్పాళ్ళ, సత్తెనపల్లి మండలాల అంగన్వాడీలు, ఐద్వా పల్నాడు జిల్లా కార్యదర్శి జి.రజిని, నాయకులు జి.ఉమశ్రీ, డి.విమల, చేనేత కార్మిక సంఘం నాయకులు ఎ.వీరబ్రహ్మం, సిఐటియు మండల కార్యదర్శి పి.మహేష్, ప్రజానాట్య మండలి నాయకులు పి.సూర్యప్రకాశరావు, కె.నాగేశ్వరావు, వెంకటనారాయణ ఉన్నారు.

ప్రజాశక్తి - వినుకొండ

అంగన్వాడీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఎం పట్టణ కార్యదర్శి బి.వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. అంగన్వాడీలపై ప్రభుత్వ నిర్బంధం, అరెస్టులకు నిరసనగా సిపిఎం కార్యాలయం వద్ద ప్రదర్శన చేశారు. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం అంగీకరించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, గ్రాడ్యుటీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్ష నేతగా జగన్ పాదయాత్రలో ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో ఎ.ఆంజనేయులు, ఎం.తిరుమలలక్ష్మి, కె.శివరామకృష్ణ, ఆర్.మునివెంకటేశ్వర్లు, బి.కోటయ్య, ఐద్వా నాయకులు నాసర్‌బి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - చిలకలూరిపేట

స్థానిక పండరిపురంలోని సిఐటియు కార్యాలయం నుండి ఎన్ఆర్‌టి సెంటర్‌లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వరకూ అంగన్వాడీలు, సిఐటియు నాయకులు నిరసన ప్రదర్శన చేశారు. సిఐటియు మండల కన్వీనర్ పి.వెంకటేశ్వర్లు మాట్లాడారు. ప్రభుత్వం తనతీరు మార్చుకోకుంటే గత ప్రభుత్వానికి పట్టిన గతే పడుతుందని హెచ్చరించారు. ప్రదర్శనలో యూనియన్ సెక్టార్ అధ్యక్షులు జి.సావిత్రితోపాటు సంఘీభావంగా రైతు సంఘం నాయకులు ఎస్.లూథర్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - అమరావతి

విజయవాడతోపాటు అన్ని ప్రాంతాల్లోనూ అంగన్వాడీలను ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేయించిందని సిఐటియు మండల కార్యదర్శి బి.సూరిబాబు విమర్శించారు. అరెస్టు చేసిన వారిని వివిధ ప్రాంతాలకు తరలించారని, సమస్యల పరిష్కరించే దమ్ము లేక అణిచివేత్తకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. మహిళలనే ఆలోచన లేకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, రానున్న ఎన్నికల్లో ఈ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పి తీరుతారని హెచ్చరించారు.

ఆడపిల్లలు పుట్టారని హత్య

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

జగనన్నకు చెబుదాంలో వచ్చిన ఫిర్యాదులకు ప్రాధాన్యమిచ్చి పరిష్కరించాలని పోలీసు సిబ్బందిని పల్నాడు ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి ఆదేశించారు. నరసరావుపేటలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన జగన్నన్నకు చెబుదాంలో ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. నరసరావుపేట మండలంలోని గోనెపూడి రైతు భరోసా కేంద్రంలో అగ్రికల్చర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న అనిల్ కుమార్ తమకు డ్రోన్, ఇతర వ్యవసాయ పరికరాలు, ట్రాక్టర్‌లు ఇప్పిస్తానని, రూ.58 లక్షలు తీసుకొని మోసం చేశాడని రైతులు ఫిర్యాదు చేశారు. దీనిపై తాను ఇప్పటికే రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదన్నారు. తనను కొడుకు చిత్రహింసలు పెడుతూ ఇంట్లో ఉండనివ్వడం లేదని మండల కేంద్రమైన యడ్లపాడుకు చెందిన వృద్ధుడు ఎస్పీని ఆశ్రయించారు.

ఆడ పిల్లలు పుట్టారని హత్య

తన కుమార్తెను ముప్పాళ్ల మండలం నార్నెపాడుకు చెందిన ఏసీ మెకానిక్ షేక్ మస్తాన్‌వలికి ఇచ్చి 2019లో వివాహం చేశామని, ఇద్దరు ఆడపిల్లలు పుట్టారనే కారణంతో తన కుమార్తె సలీమాను అల్లుడు మస్తాన్‌వలి కుటుంబ సభ్యులు కలిసి గతేడాది అక్టోబర్‌లో హత్య చేశారని ఫిరంగిపురం మండలం మేరికపూడికి చెందిన మృతురాలి తల్లి షేక్ జరీనా ఫిర్యాదు చేశారు. హత్యపై ముప్పాళ్ళ పోలీసుస్టేషన్లో ఫిర్యాదు చేసినా న్యాయం చేయలేదని వాపోయారు.

ఆస్తి కోసం ఆత్తమామల వేధింపులు

అనారోగ్యంతో భర్త చనిపోగా అత్త మామలు తన కుమార్తెకున్న ఆస్తిని కాజేయడానికి తనను వేధింపులకు గురి చేయడంతో పాటు అనారోగ్యంతో 7 ఏళ్ల కుమార్తె చావుకు కారణమయ్యారని, కొడుకును ఇవ్వకుండా మాయం చేశారని దుర్గి మండలం అడిగోప్పులకు చెందిన అత్తమామలపై

బొల్లాపల్లి మండలం రాములాపురానికి చెందిన ఆశ్విని ఫిర్యాదు చేశారు. తన కుమారుని గురించి ఆరా తీసిన తన తల్లిదండ్రులపై అత్తమామలైన కొమ్ము కోటయ్య, అంకాలమ్మ దాడి చేశారని, దుర్గి, బొల్లాపల్లి పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదని చెప్పారు.

పోలీసులకు పట్టించినా వదిలేశారు

భవన నిర్మాణ పనుల నిమిత్తం కొంతమందిని తీసుకుని కర్ణాటక రాష్ట్రం వెళ్లానని, 13 ఏళ్లుగా అక్కడే ఉంటూ పని చేసుకుంటున్న క్రమంలో చిత్తూరు

జిల్లాకు చెందిన రామ్మోహనరావు తనకు చెందిన స్థలాన్ని విక్రయిస్తానని నకిలీ పత్రాలు చూపి విడతల వారీగా రూ.22 లక్షలు తీసుకుని మోసం చేశారని గురజాలకు చెందిన మహంకాళి గురవయ్య, పార్వతి దంపతులు ఫిర్యాదు చేశారు. తాము మోసపోయినట్లు గురజాల పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసి నిందుతుడిని పట్టించగా పోలీసులు మాట్లాడి వదిలేశారని వాపోయారు.

సమస్యలను పరిష్కరించకుంటే ఆందోళన ఉధృతం

ప్రజాశక్తి-మంగళగిరి రూరల్

అంగన్వాడీల సమస్యలను వెంటనే పరిష్కరిం చాలని, ఎస్మా ప్రయోగాన్ని నిరసిస్తూ ఛలో విజయవాడ కు పిలుపునివ్వగా సోమవారం రోజు అరెస్టు ల పర్వం కొనసాగింది. మంగళవారం రాత్రి నుండి సీఐటీయూ నేతలను అరెస్ట్ చేసేందుకు పోలీసులు ప్రయత్నించారు. సి ఐ టి యు రాజధాని డివిజన్ నాయకులు ఎం. భాగ్యరాజును చినకాకాని వద్ద అరెస్టు చేసి మంగళగిరి రూరల్ స్టేషన్ కు తరలించారు. తాను ఊరు వెళ తున్నానని చెప్పినప్పటికీ పోలీసులు వినకుండా స్టేషన్ కు తరలించారు. సోమవారం తెల్లవారుజామున నుండే టోల్ గేట్ వద్ద సిఐ, ఎస్ఐ ల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోలీసులు గస్తీ ఏర్పాటు చేసి విజయవాడ వైపు వెళ్ళే వాహనాలను తనిఖీ లు చేపట్టారు. ఆటో లతో పాటు, ఆర్టీసి బస్సు లలో ప్రయాణించే వారిని సైతం తనిఖీ చేశారు. కాజా టోల్ గేట్ తో పాటు చినకాకాని, ఎన్నారై వై జంక్షన్, ఆత్మకూరు తదితర ప్రాంతాల్లో అనుమానం వచ్చిన ప్రతి ఒక్కరినీ అక్కడే నిలుపదల చేసి వివరాలు సేకరించి అరెస్టు లు చేశారు. మొత్తం 150మంది వరకు అరెస్ట్ చేసి గుంటూరుకు తరలించారు.

ప్రజాశక్తి-తెనాలిరూరల్

స్థానిక విఎస్సార్ అండ్ ఎన్వీఆర్ కళాశాల ఎదురు తెనాలి విజయవాడ రహదారిపై నిర్వహిస్తున్న సమ్మెకు సిఐటియు, సిపిఎం పార్టీలు తమ పూర్తి మద్దతును తెలుపుతున్నాయి. సోమవారం విజయవాడ ధర్నా చౌక్ ఆందోళనలకు మద్దతు తెలుపుతున్న సిఐటియు, సిపిఎం, రైతు సంఘాల నాయకులును పోలీసులు ముందస్తు అరెస్టులు చేశారు. సోమవారం తెనాలి గ్రామీణ, 1, 2, 3 టౌన్ పోలీసులు రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ములకా శివ సాంబిరెడ్డి, షేక్ హుస్సేన్ వలి, అంగన్వాడీ కార్యకర్తలు దుర్గ, రమాదేవి, విజయలక్ష్మి, శోభారాణి, రాధిక, ఆదిలక్ష్మి కమల సామ్రాజ్యం శోభ తులసి కష్ణకుమారి నాగలక్ష్మి తదితరులను నిర్బంధించారు. ఆదివారం రాత్రి నాయకుల ఇళ్లకు చేరుకుని విజయవాడ ధర్నాకు వెళ్లకూరాదని ముందస్తు నోటిసులు జారీ చేశారు.

ప్రజాశక్తి, తాడేపల్లి రూరల్

ప్రజా సమస్యలు జగనన్నకు చెప్పేందుకు ఆయా కార్మిక సంఘాలు పిలుపునిచ్చిన నేపథ్యంలో కార్మిక, ప్రజా సంఘాలను పోలీసులు అక్రమ అరెస్టులు చేయడం అప్రజాస్వామికమని సిఐటియు తాడేపల్లి మండల నాయకులు దొంతి రెడ్డి వెంకటరెడ్డి అన్నారు. సోమవారం ఎం.టి.ఎం.సి పరిధిలోని ప్రాతూరు రోడ్డు జాతీయ రహదారి వద్ద, సిఐటియు ప్రజా సంఘాల నాయకులు జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి పిలుపునిచ్చిన నేపథ్యంలో జాతీయ రహదారి వద్ద నిరసన చేస్తున్న సిఐటియు ప్రజా సంఘాల నాయకులను తాడేపల్లి పోలీసులు అరెస్టు చేసి, అనంతరం దుగ్గిరాల పోలీస్ స్టేషన్ కు తరలించారు. అరెస్టు చేసిన క్రమంలో కుంచనపల్లి సిపిఎం సానుభూతిపరులు మద్దూరు ఏసుదాసు అనే కార్యకర్తకు చెవికి గాయమై, రక్తస్రావం అయింది. నిరసన చేస్తున్న సిఐటియు, ప్రజా సంఘాల నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం అప్పజాస్వామికమని సిఐటియు నాయకులు దొంతి రెడ్డి వెంకటరెడ్డి పోలీసులను నిలదీశారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా అంగనవాడీలు తమ న్యాయమైన కోరికలు పరిష్కరించాలని గత 42 రోజులుగా సమ్మె చేస్తున్న కూడా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గం అన్నారు. అరెస్ట్ అయిన వారిలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తాడేపల్లి మండల నాయకులు అమ్మిశెట్టి రంగారావు, బొప్పన గోపాలరావు, మేడూరి పాములు, సిఐటియు ఆటో డ్రైవర్స్ యూనియన్ నాయకులు గోపాలం శంకర్రావు, కౌలు రైతు సంఘం నాయకులు పల్లపాటి సుబ్బారావు, మద్దూరి ఏసుదాసు ఉన్నారు.

ప్రజాశక్తి దుగ్గిరాల

సిఐటియు సిపిఎం నాయకులను తాడేపల్లి మండలం ఓల్డ్ టోల్ ప్లాజా వద్ద పోలీసులు అదుపులో తీసుకొని సోమవారం దుగ్గిరాల పోలీస్ స్టేషన్ కు తరలించారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో సిపిఎం తాడేపల్లి మండల నాయకులు దొంతి రెడ్డి వెంకట్ రెడ్డి నాయకులు వేముల దుర్గారావు కట్టే కరుణాకర్ రావు బోరా వెంకటేశ్వరరావు గోపాలం శంకర్రావు మేడూరి పాములు దొంతి రెడ్డి విజయభాను రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి మంగళగిరి

మంగళగిరి అంబేద్కర్ సెంటర్లో ఏర్పాటైన సమ్మె శిబిరంలో అంగన్వాడీల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలకు నిరసనగా అంగనవాడి లు చేతులకు సంకెళ్లతో నిరసన వ్యక్తం చేశారు. చలో

అక్రమ అరెస్టులకు నిరసన

విజయవాడకు వెళ్లనీయకుండా సిఐటియు జిల్లా నాయకులు ఎస్ ఎస్ చంగయ్య, ఏఐటీయూసీ నాయకులు ఏ ప్రభాకర్ లను మంగళగిరి పట్టణ పోలీస్ పోలీసులు సోమవారం ఉదయం అరెస్ట్ చేసి పట్నణ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మధ్యాహ్నం తర్వాత విడుదల చేశారు.

అంగన్వాడీ కార్యకర్తల అరెస్టు :జగనన్నకు చెబుదాం అనే కార్యక్రమానికి వస్తున్న కోనసీమ అంబేద్కర్ అంగన్వాడి కార్యకర్తలను అరెస్టు చేసి మంగళగిరి పట్టణ పోలీస్ స్టేషన్ కు తరలించారు.

ప్రజాశక్తి - పెదకాకాని రూరల్

అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని సిఐటియు జిల్లా కార్యదర్శి నన్నపనేని శివాజీ అన్నారు. సోమవారం తెల్లవారుజామున అంగన్వాడీ మహిళ శ్రామికుల జీతభత్యాలు, పనిభారాలు తదితర సమస్యలపై ఆధ్వర్యంలో గత 42 రోజులుగా సమ్మె జరుగుతుందని,వారి డిమాండ్లకు మద్దతుగా ప్రజల నుండి సేకరించిన కోటి సంతకాలను జగనన్నకి సమర్పించడానికి వస్తున్న అంగన్వాడీలపై పాశవికంగా పోలీసులతో దాడి చేయించడం అన్యాయమన్నారు. దీక్షా శిబిరంపై 42వ, రోజు తెల్లవారు జామున మద్దతు తెలిపిన సిఐటియు జిల్లా కార్యదర్శి నన్నపనేని శివాజీని టోల్ గేట్ వద్ద అరెస్టు చేసి పెదకాకాని పోలీస్ స్టేషన్ లో నిర్బంధించారు.

ప్రజాశక్తి-తాడేపల్లి

రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా అంగన్‌వాడీలు సోమవారం కోటి సంతకాలతో జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి సిద్ధమయ్యారు. ఈ నేపథ్యంలో తాడేపల్లిని పోలీసులు తమ ఆధీనంలోకి తీసుకున్నారు. సిఎం ఇంటి సమీపంలోని అమరారెడ్డి కాలనీ ప్రాంతంతో పాటు బైపాస్‌రోడ్డు పెట్రోల్ బంకు, వారధికి ఇరువైపులా సుందరయ్య నగర్‌కు వెళ్లే రోడ్డు, ఉండవల్లి సెంటర్, ప్రకాశం బ్యారేజీ రోడ్లను సుమారు 600 మంది పోలీసుల ఎక్కడికక్కడ దిగ్బంధించారు. అనుమానం ఉన్న ప్రతీ వాహనాన్ని తనిఖీ చేసి పంపించారు. సుందరయ్య నగర్ నుంచి అంగన్‌వాడీలకు మద్దతుగా సిపిఎం, సిఐటియు నాయకులు ప్రదర్శనగా సిఎం ఇంటి వైపు వెళ్లడానికి ప్రయత్నించారు. మణిపాల్ ఆసుపత్రి దాటిన తరువాత సిఐ బ్రహ్మయ్య తమ సిబ్బందితో నాయకులను అరెస్టు చేసి శుభమస్తు కల్యాణ మండపానికి తరలించారు. అంతకు ముందు నాయకులతో సిఐ వాగ్వివాదానికి దిగారు. మాట్లాడే పని లేదు ఎత్తి పడేయండంటూ దొరికిన వారిని దొరికినట్లు పోలీసులు ఏర్పాటు చేసిన వాహనాల్లో పడేసి తరలించారు. అరెస్టయిన వారిలో అంగన్‌వాడీల సంఘం తాడేపల్లి గౌరవాధ్యక్షులు వేముల దుర్గారావు, సిపిఎం పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు, నాయకులు కొట్టె కరుణాకరరావు, డి.విజయభాస్కరరెడ్డి, వై.బర్నబస్, ఐ.ఇస్సాక్, కట్టా మేరి, కె.ప్రభాకరరావు, కొండబాబు ఉన్నారు. కుంచనపల్లి క్రాస్ వద్ద జరిగిన ఆందోళనలో అరెస్టు చేసిన సిపిఎం, సిఐటియు నాయకులను శుభమస్తు కల్యాణ మండపానికి తరలించిన అనంతరం టౌన్, రూరల్ నాయకులను పోలీసు వ్యానులో దుగ్గిరాల తరలించారు. సాయంత్రం ఆరు గంటలకు సొంత పూచీకత్తుపై విడుదల చేశారు.

ఐద్వా ఖండన :శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్న సిపిఎం, సిఐటియు నాయకులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని సుందరయ్య నగర్ ఐద్వా నాయకులు తీవ్రంగా ఖండించారు. అరెస్టయిన వారిని పరామర్శించారు. ఈ సందర్భంగా ఐద్వా నాయకులు ఉష మాట్లాడుతూ అరెస్టులకు అధైర్యపడొద్దని, పోరాడి సాధించుకోవాలని అన్నారు. ఇప్పటికైనా సిఎం తమ గోడు పట్టించుకోని సమస్యలను పరిష్కరించాలని అంగన్‌వాడీలు కోరారు.

రేపటి బంద్‌ను జయప్రదం చేయండి

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించకుండా అక్రమ అరెస్టులకు తెగబడిన ప్రభుత్వ తీరును నిరసిస్తూ అన్ని ట్రేడ్ యూనియన్ సంఘాల ఆధ్వర్యంలో బుధవారం జరగనున్న రాష్ట్ర బంద్‌ను జయప్రదం చేయాలని సిపిఎం రాజధాని డివిజన్ కమిటీ కార్యదర్శి ఎం.రవి కోరారు.

ప్రాతూరు రోడ్డు వద్ద వెంకటరెడ్డిని అరెస్టు చేస్తున్న పోలీసులు

కాజ టోల్‌గేట్ వద్ద

దుగ్గిరాల పోలీస్‌స్టేషన్‌లో



మంగళగిరి పోలీస్ స్టేషన్‌లో

పెదకాకాని, తెనాలి పోలీస్ స్టేషన్‌లో నాయకులు

తెనాలిలో

తాడేపల్లిలో అరెస్టులు

అరెస్టు అయిన అంగన్వాడీలను పరామర్శిస్తున్న ఐద్వా నాయకులు ఉష

మంగళగిరిలో దీక్షలకు మద్దతు తెలుపుతున్న బాలకృష్ణ

రేపటి బంద్‌ను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - మంగళగిరి

అంగన్వాడీల పై రాష్ట్ర ప్రభుత్వ దమనకాండ కు నిరసనగా 24వ తేదీన రాష్ట్రవ్యాప్తంగాజరిగే బందులో మంగళగిరి పట్టణ ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని సోమవారం మంగళగిరి సీఐటీయూ కార్యాలయంలో జరిగిన అఖిలపక్ష కార్మిక సంఘాలు, ప్రజా సంఘాల సమావేశం నిర్ణయించింది. ఈ సమావేశానికి వి వి జవహర్లాల్ అధ్యక్షత వహించారు. 42 రోజుల నుండి తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆందోళన లు చేస్తున్న అంగన్వాడీలపై అత్యంత పాశవికంగా, దుర్మార్గంగా రాష్ట్ర ప్రభుత్వం పోలీసులతో దాడులు చేయించి, అరెస్టులు చేసి నిర్బంధించడాన్ని వ్యతిరేకిస్తూ, కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా ఈ నెల 24వ తేదీ మంగళగిరి పట్టణంలో జరిగే బందు కువ్యాపార, వాణిజ్య ,వర్తక వర్గాల వారు, పాఠశాలలు, కళాశాలలు సినిమా హాల్స్ ,హోటల్స్ వారు సహకరించాలని కార్మిక సంఘాలు, ప్రజా సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. 24వ తేదీన మంగళగిరిలో ర్యాలీ నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు. ఈ సమావేశంలో టీఎన్ టియుసి నాయకులు గోవాడ దుర్గారావు, వాక మాధవరావు, విన్నకోట శ్రీనివాసరావు, షేక్ సుభాని, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్ష కార్యదర్శులు సంకా బాలాజీ గుప్తా, వీసం వెంకటేశ్వరావు, సిఐటియు నాయకులు ఎస్ ఎస్ చెంగయ్య , జెవి రాఘవులు, టి శ్రీరాములు, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి బాలకృష్ణ, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏఐటియుసి పి నాగేశ్వరావు, ఏఐటియుసి నాయకులు చిన్ని సత్యనారాయణ, బి శ్రీనివాసరావు, ఎస్ఎఫ్ఐ నాయకులు ఎం బాలాజీ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పి పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తుళ్లూరు

అంగన్వాడీల పై రాష్ట్ర ప్రభుత్వ ధమనకాండ కు నిరసనగా జనవరి 24న తలపెట్టిన రాష్ట్రవ్యాప్త బందను రాజధాని ప్రాంత ప్రజలందరూ జయప్రదం చేయాలని సిఐటియు రాజధాని డివిజన్ కమిటీ అధ్యక్ష ,కార్యదర్శి ఎం రవి, ఎం భాగ్యరాజు విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు తుళ్లూరు లో సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 42 రోజుల నుండి తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆందోళనలు చేస్తున్న అంగన్వాడీలపై అత్యంత పాశవికంగా, దుర్మార్గంగా రాష్ట్ర ప్రభుత్వం పోలీసులతో దాడులు చేయించి, అరెస్టులు చేసి నిర్బంధించడాన్ని వ్యతిరేకిస్తూ, కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా జరిగే బంద్ లో రాజధాని ప్రాంతంలో జయప్రదం చేయాలని వారు కోరారు. 24వ తేదీన తుళ్లూరులో ర్యాలీ నిర్వహిస్తామని తెలిపారు.

అంగన్‌వాడీల అరెస్టులకు పలు సంఘాలు ఖండన

ప్రజాశక్తి-గుంటూరు

అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు నిరవధిక సమ్మెలో భాగంగా విజయవాడలో నిరాహార దీక్షలను అర్ధరాత్రి భగ్నం చేయటం, ఛలో విజయవాడ కార్యక్రమంపై నిర్భంధం విధించటంపై పలు ప్రజా సంఘాల నాయకులు అభ్యంతరం వ్యక్తం చేశారు. శాంతియుతంగా సాగుతున్న సమ్మెపై ప్రభుత్వం పోలీసుల్ని ప్రయోగించి పోలీసు రాజ్యాంగ మార్చిందని పిఒడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.విష్ణు, పిడిఎస్‌యు మాజీ రాష్ట్ర అధ్యక్షులు యు.గనిరాజు, ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నాగేశ్వరరావు, కృష్ణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాజ్యాంగం కల్పించిన పౌర, ప్రజాస్వామిక హక్కులను హరిస్తుందని విమర్శించారు. అంగన్‌వాడీల న్యాయమైన సమస్యలు పరిష్కరించకుండా ఉద్యమాన్ని అణచివేయటానికి పోలీసు నిర్భందం ప్రయోగించటం అప్రజాస్వామికం అని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంచుమాటి కంచుమాటి అజయ్‌కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అంగన్‌వాడీలకు మద్దతుగా ఈనెల 24న జరిగే బంద్‌కు అన్ని వర్గాలూ మద్దతు ఇవ్వాలని కోరారు. లక్ష మందికిపైగా అంగన్‌వాడీలు 40 రోజులకుపైగా ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకుండా మొండి వైఖరి అవలంబిస్తుందని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పూరి నరసింహారావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అప్రజాస్వామికంగా వ్యవహరిస్తే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ప్రభుత్వం మొండి వైఖరి విడనాడి సమస్యలు పరిష్కరించాలన్నారు.

ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్ల జాబితా

సత్తెనపల్లి ఆర్డీఓ బిఎల్ఎన్ రాజకుమారి

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్ల జాబితా అంటించాలని సత్తెనపల్లి తహసిల్దార్ సురేష్ నాయక్ బిఎల్ఓల ను ఆదేశించారు. సత్తెనపల్లి తహసిల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ సురేష్ బిఎల్ఓలతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్ల తుది జాబితా ప్రచురించిన క్రమంలోప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్ల జాబితా ను అంటించాలని అలాగే గ్రామ సచివాలయంలో జాబితాను ఓటర్లకు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.

సత్తెనపల్లి రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వ హించారు. వృద్ధులకు ఇంటి నుండే ఒట్టు హక్కు వినియోగించుకునే అవకాశం, సత్తెనపల్లి నియోజకవర్గం లో 90 ఏళ్లకు పైబడిన వృద్ధులు మంచానికే పరిమితమైన ఓటర్లకు ఇంటి నుండే ఓటు హక్కు వినియోగించుకునే అవ కాశం కల్పిస్తున్నట్లు రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివ రించారు. పోస్టల్ బ్యాలెట్ మాదిరిగా ఎన్నికల కమిషన్ వృద్ధులకు అవకాశం కల్పించిందని చెప్పారు. సమావేశంలో టిడిపి నాయకులు ఎ.సాంబయ్య, పి.వెంకట కోటయ్య, జానీ బాబు వైసిపి నేతలు సిహెచ్ సాంబశివరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మూర్తి, సిపిఐ నాయకులు ఇర్మీయా పాల్గొన్నారు.

ఓటర్ల తుది జాబితా ప్రచురణ

ప్రజాశక్తి-పెదకూరపాడు

పెదకూరపాడు శాసనసభ నియో జకవర్గము లోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో తుది ఓటరు జాబితాను నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారి డి .నాగజ్యోతి ప్రచురించారు. సదరు కార్యక్రమంలో పెదకూరపాడు సహాయ ఓటర్ నమోదు అధికారి మహమ్మద్ జియా ఉల్ హక్ పాల్గొ న్నారు. అందరు బిఎల్వోలు సంబంధిత పోలింగ్ కేంద్రంలో తుది ఓటర్ జాబితాను ప్రచురించారు.

షర్మిలపై విమర్శలు తగదు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిలను విమర్శించే అర్హత రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు సజ్జ ల రామ కృష్ణారెడ్డికి లేదని రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి , చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి ఎం . రాధాకృష్ణ అన్నారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇంటిపేరు మార్చమని షర్మిలకు సలహా ఇచ్చే ముందు కాంగ్రెస్ పార్టీ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డిపేరు, కాంగ్రెస్ పార్టీ పేరు రెండింటిని తొలగించి, సొంత పేరుతో పార్టీ పెట్టుకున్న తర్వాతే షర్మిల ఇంటిపేరు మార్చుకోమని సూచించే అర్హత వైసిపి నాయకులకు ఉందన్నారు. మణిపూర్ రాష్ట్రంలో రెండువేల చర్చిలను ధ్వంసం చేసి 60 వేల మంది క్రైస్తవులను నిరాశ్రయులను చేసి అనేక మంది క్రైస్తవ మహిళలను నగ్నంగా ఊరేగించి హత్య చేసినప్పటికీ సిఎం జగన్ ఖండించలేదని విమర్శించారు. ఇకనైనా విమర్శలు మానుకోవాలని లేకుంటే కాంగ్రెస్ పార్టీ నుంచి ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు.

'జగనన్నకు చెబుదాం'కు 108 ఫిర్యాదులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

జగనన్నకు చెబుదాం ఫిర్యాదులు సకాలంలో పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ జిల్లా అధికారులను ఆదేశించారు. నరసరావుపేట జిల్లా కలెక్టరేట్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్పందన హాలులో 'జగనన్నకు చెబుదాం' స్పందన ఫిర్యాదులను జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ స్వీకరించారు.108 ఫిర్యాదులు అందినట్లు జిల్లా కలెక్టరేట్ సిబ్బంది తెలిపారు.అర్జీదారులు సుదూర ప్రాంతాల నుంచి రావడంతో, వారికి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పల్నాడు జిల్లా వారి సహకారంతో ఉచిత అన్నదానం చేశారు.

అధికార పార్టీ నాయకులకు సహకరిస్తూ రెవిన్యూ అధికారుల అక్రమం

గ్రామ సమీపంలో ఉన్న 7.15 సెంట్ల ప్రభుత్వ భూమిలోని గుట్టలు , రాళ్లు తొలగించి తరతరాలుగా సాగు చేసుకుని కుటుంబాన్ని పోషించు కుంటున్నామని, ఆ భూమిపై హక్కులు కల్పించి ఆదుకోవాలని రెవిన్యూ అధికారులను కోరితే వారు అధికార పార్టీ నాయకులతో కుమ్మక్కయ్యారని మాచర్ల మండలం సుబ్బారెడ్డిపాలెంకి చెందిన దంపతులు బత్తుల లక్ష్మయ్య, మంగమ్మ ఫిర్యాదు చేశారు. ఐదెకరాల భూమిని మాచర్లకు చెందిన యు.పద్మ కాజేయాలని చూస్తు న్నారని, ఆ భూమిని రెవిన్యూ అధికారులు ఆమె పేరిట నమోదు చేశారని చెప్పారు. ఈ విషయమై ప్రశ్నిస్తే బెదిరింపులకు దిగుతున్నారని, అక్రమాలకు పాల్పడ్డ రెవిన్యూ అధికారులపై చర్యలు తీసు కోవాలని కోరారు.

జగనన్న కాలనీలో రోడ్లు వేయండి

జగనన్న కాలనీలో ప్రభుత్వం మౌలిక సదుపాయాల కల్పన మరిచిందని లింగంగుంట్ల జగనన్న కాలనీకి చెందిన మహిళలు ఫిర్యాదు చేశారు. అప్పులు చేసి జగనన్న కాలనీలలో కట్టుకున్న ఇళ్ళు నివాసయోగ్యంగా లేకపోవడంతో అద్దె ఇళ్లలోనే ఉంటున్నామని లింగంగుంట్ల గ్రామ పరిధిలోని పంపు బావి సెంటర్ కు సమీపంలోని జగనన్న కాలనీకి చెందిన మహిళలు రామలక్ష్మి,అనసూర్య, పద్మ, భవాని, బుజ్జి, అపర్ణ, ఏబేలు చెప్పారు. మౌలిక వసతుల విషయమై ఇప్పటికే అనేక మార్లు ఫిర్యాదు చేసినా అధికారులు స్పందిం చడం లేదన్నారు.

ఇళ్ళు ఖాళీ చేయాలని బెదిరింపు

నిరుపేదలమైన తమకు గతంలో గ్రామ పెద్దలు పంచాయితీ పరిధిలోని 4 సెంట్ల భూమిని తమకు చెరో 2 సెంట్ల చొప్పున ఇచ్చి గుడిసెలు వేసుకొని జీవనం సాగించేందుకుఅనుమతి ఇచ్చారని రెంత చింతల మండలం జెట్టిపాలెం కి చెందిన ఎం.పెద్ద బిక్షానాయక్, చిన్న బిక్షా నాయక్ లు చెప్పారు. కాల క్రమంలో 30 ఏళ్ల క్రితం పక్కా ఇళ్లు నిర్మించి అందులో నివసిస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో గ్రామ సచివాలయం, రైతు భరోసా కేం ద్రం, అమూల్ పాలకేంద్రం నిర్మించారని వాటికి సమీపంలో తమ గృహాలు ఉండడం ఓర్చుకోలేని అధికార పార్టీ నాయకులు, రెవిన్యూ అధికారులను అడ్డం పెట్టుకొని తమను రోడ్డుకు లాగా లని చూస్తున్నారని ఫిర్యాదు చేశారు. తమ కు న్యాయం చేయాలని కోరారు.

పురుగు మందు డబ్బాతో బాధితుడు

ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి సహకారంతో పొందిన నివేశన స్థలాన్ని కానిస్టేబుల్ ఆక్రమించి బెదిరింపులకు పాల్పడుతున్నాడని మూడేళ్లుగా పోలీసులు, రెవిన్యూ అధికారుల చుట్టూ తిరిగినా న్యాయం జరగలేదని మండల కేంద్రం రొంపిచర్లకి చెందిన ఉయ్యాల శివకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. స్థలాన్ని కబ్జా చేసిన చిలకలూరిపేట పోలీస్ స్టేషన్ విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ ఉయ్యాల రమేష్ బాబు, స్థలం విష యంలో జోక్యం చేసుకుంటే గంజాయి కేసు పెట్టి జైలుకు పంపిస్తానని బెదిరిస్తున్నాడని , దీంతో మనస్థాపం చెందిన తాను కలెక్టర్ కార్యాలయం వద్ద ఆత్మహత్య చేసుకుందామని వచ్చానని చెప్పాడు. ఇప్పటికైనా అధికారులు స్పందించి న్యాయం చేయాలని న్యాయం చేయాలని కోరారు. ఆ సమయంలో అక్కడే ఉన్న స్పెషల్ బ్రాంచ్ పోలీస్ అధికారి బాషా బాధితునికి నచ్చజెప్పి పురుగుమందు డబ్బాను లాక్కున్నాడు.

'స్పందన' ఫిర్యాదులపై స్పందన లేదు

స్పందన కార్యక్రమంలో ఫిర్యాదులపై స్పందన లేదని టిడిపి నరసరావుపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. సోమవారం నియోజకవర్గంలో పలు సమస్యలపై జగనన్నకు చెబుదాంలో ఫిర్యాదు చేశారు. స్పందన కార్యక్రమంలో ప్రజా సమస్యలు అర్జీలకు పరిమితమయ్యాయని, సమస్యలు పరిష్కరం కావడం లేదన్నారు. ప్రతిపక్షాల అనుమతి లేకుండా పోలింగ్ బూతుల మార్పునకు కారణం చెప్పకుండా పోలింగ్ బూతులు మార్చడం వైసిపి చేస్తున్న కుట్ర రాజకీయాల్లో భాగమని మండిపడ్డారు. పోలింగ్ బూతుల మార్పు ప్రక్రియను ఉపసంహరించుకోని యధావిధిగా పోలింగ్ బూతులు నిర్వహణ చేయకపోతే కోర్టుకు వెళ్లి నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన అధికారుల పై చర్యలు తీసుకునేలా పోరాటం చేస్తామన్నారు. పట్టణంలో పారిశుద్ధ్యం సరిగ్గా లేదని మురుగునీరు రోడ్ల పై ప్రవహిస్తుందని ఎన్నిసార్లు స్పందనలో ఫిర్యాదు చేసిన కలెక్టర్ చర్యలు తీసుకోకపోవడం బాధాకరమన్నారు.

ఫిర్యాదులు స్వీకరిస్తున్న జాయింట్ కలెక్టర్ ఎ.శ్యాం ప్రసాద్

అంగన్వాడీలకు ప్రజా సంఘాల మద్దతు

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ప్రజా సంఘాల వారు కలెక్టర్ కు వినతిపత్రం సమ ర్పించారు. అంగన్వాడీల అక్రమ నిర్బంధాలను వ్యతిరేకిస్తూ పిడిఎం ఆధ్వర్యంలో జగనన్నకు చెబుదాం లో ఫిర్యాదు చేశారు. కలెక్టర్ కార్యాలయం ఎదుట ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం పిడిఎం రాష్ట్ర నాయకులు వై.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అంగన్వాడీల శాంతియుతంగా నిరసన చేపడితే పోలీసులు గృహ నిర్బంధాలు చేయడం బెదిరింపులకు, పాల్పడడం తగదన్నారు . జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి వెళుతున్న అంగన్వాడీలను అరెస్టు చేయడం దుర్మార్గమని అన్నారు. అంగన్వాడీలకు కనీస వేతనాలు చేయాలని అంగన్వాడీలు చేసే పోరా టానికి పిడిఎఫ్ అండగా ఉం టుందన్నారు. కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన వారిలో పిడిఎం సీనియర్ నాయకులు నల్లపాటి రామా రావు, జిల్లా కార్యదర్శి జి రామకష్ణ, ప్రగతిశీల కార్మిక సమాఖ్య నాయకులు కంబాల ఏడుకొండలు, కుల నిర్మూలన పోరాట సమితి నాయకులు బ్రహ్మం, సాంబయ్య ఉన్నారు.

జాయింట్ కలెక్టర్‌కి వినతిపత్రం అందజేస్తున్న ఏపూరి గోపాలరావు, రైతులు

సన్న, చిన్న కారు రైతులకు పట్టాలివ్వండి

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

పిడుగురాళ్ల పట్టణ శివారులో గల ఎర్రవాగు పోరంబోకు డి నెంబర్ 309/2ఎ లో భూములు సాగు చేసుకుంటున్న సన్న, చిన్న కారు రైతులకు వెంటనే పట్టాలు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏపూరి గోపాలరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం భూములకు పట్టాలు ఇవ్వాలని కోరుతూ రైతు సంఘం ఆధ్వర్యంలో స్పందన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా గోపాలరావు మాట్లాడుతూ 42 సంవత్సరాలుగా దాదాపు 40 మంది సన్న చిన్న కారు రైతులు ఈ భూములు సాగు చేసుకుంటూ కుటుంబాలు గడుపుకుంటున్నారని చెప్పారు. వీరంతా బీసీ, ఎస్టీ సామాజిక వర్గాలకు చెందిన పేద రైతులు, రెక్కల కష్టం పై ఆధారపడి సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారన్నారు. ఇదే సమయంలో స్థానికంగా ఒక రియల్ ఎస్టేట్ యజమాని ఈ పొలాల్లో గుండా రోడ్డు వేసేందుకు ప్రయత్నం చేస్తూ వీరు పొట్ట కొట్టేందుకు ప్రయ త్నం చేస్తున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని, ఏళ్ల తరబడి సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలిచ్చి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులు సంపత్ వెంకటకష్ణ, వడితే వశ్రాం నాయక్, మాడావత్ లక్ష్మానాయక్, సంపతి శీను తదితరులు పాల్గొన్నారు

మిరప పొలంలో పంటకోత ప్రయోగ

ప్రజాశక్తి-ఈపూరు : ప్రకృతి వ్యవసాయం వైపు రైతులు మొగ్గు చూపాలని వ్యవసాయ ప్రాజెక్టు ఎన్ ఎఫ్ ఏ ఎస్ సభ్యులు సైదయ్య, నందకుమార్ అన్నారు. మండలం లోని బొమ్మరాజుపల్లిలో ప్రకృతి వ్యవసాయ విధా నంలో సాగుచేసిన రైతు ఎం.లక్ష్మానాయక్ మిరప పొలంలో సోమవారం పంట కోత ప్రయోగం నిర్వహించారు. ఎకరాకు 15 క్వింటాళ్లు దిగుబడి అంచనా వచ్చిందని రైతు పెట్టుబడిగా ఎకరాకు రూ. 53,500 లు మాత్రమే ఖర్చు చేసినట్లు తెలిపారు.

ప్రజాశక్తి 7
గుంటూరు జిల్లా
మంగళవారం 23 జనవరి 2024

చేనేత మీద జిఎస్‌టి రద్దు చేయాలి

చేనేత కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలో పలు తీర్మానాలు ఆమోదం

ప్రజాశక్తి మంగళగిరి : చేనేత పరిశ్రమ రక్షణ, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం కార్మికులను సంఘటితం చేసి పోరుబాట సాగించేందుకు రెండు రోజులపాటు మంగళగిరిలో జరిగిన ఆంధ్ర ప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలో తీర్మానాలు చేసినట్లు ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలు నాగేశ్వరరావు సోమవారం తెలిపారు. చేనేతపై కేంద్ర ప్రభుత్వం విధించిన జీఎస్టీని పూర్తిగా రద్దు చేయాలి. చేనేత సహకార సంఘాలకు ప్రభుత్వం ఇవ్వవలసిన బకాయిలను వెంటనే చెల్లించి, రుణమాఫీ చేయాలి.11 రకాల చేనేత వస్త్రాల రిజర్వేషన్ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని తీర్మానించినట్లుగా తెలిపారు. నేత నేసే ప్రతి చేనేత కార్మికునికి ఎలాంటి నిబంధనలు లేకుండా నేతన్న నేస్తాన్ని వర్తింప చేయాలని, చేనేత కార్మికుని కుటుంబానికి నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ను అమలు చేయాలని, రాష్ట్ర బడ్జెట్లో చేనేతకు 1000 కోట్లు కేంద్ర ప్రభుత్వ బడ్జెట్లో పదివేల కోట్లు నిధులు కేటాయించాలని తదితర తీర్మానాలు చేసినట్లుగా చెప్పారు.

విపత్తు సహాయ నిధి నుండి నష్టపరిహారం చెల్లించాలి

తహశీల్దార్‌కు వినతి పత్రం ఇచ్చిన రైతు సంఘం నాయకులు, పసుపు రైతులు

తాసిల్దార్ కు వినతి పత్రం సమర్పిస్తున్న నాయకులు, రైతులు

ప్రజాశక్తి దుగ్గిరాల

విపత్తుల సహాయ నిధి నుండి నష్టపోయిన రైతులకు ఆదుకోవాలని పసుపు రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ జొన్న శివశంకర్ కోరారు. స్థానిక తాహశీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం తహశీల్దార్ కే మల్లేశ్వరికి వినతి పత్రం అంద జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ధరల ప్రకారం నష్టపోయిన రైతులకు బీమా సౌకర్యం కల్పించాలని రైతు వడ్డీ ఎత్తివేయాలని కోల్డ్ స్టోరేజ్ లో ఎంత సరుకు ఉన్నది ఎంతమంది రైతులకు సంబంధించినది అని వివరాలు తెలియజేయాలన్నారు. నష్టపోయిన రైతులను ఆదు కోవడానికి ప్రభుత్వం స్పందించాలన్నారు. కార్యక్రమంలో బాపట్ల రైతు సంఘం అధ్యక్షులు వేములపల్లి వెంకటరామయ్య, రైతులు మోదుగుల శ్రీనివాసరెడ్డి, బుర్ర ముక్కు గోపాల రెడ్డి, రామస్వామి, బొబ్బ సురేష్ ,నాదెండ్ల సురేంద్ర ,టి శ్రీనివాసరావు, కొల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో 17,72,022 మంది ఓటర్లు

ప్రజాశక్తి-గుంటూరు

ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గ దర్శకాల ప్రకారం ప్రత్యేక సంక్షిప్త సవరణ 2024 అన్ని ప్రక్రియలు పూర్తి చేసి గుంటూరు జిల్లాలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో 17,72,022 ఓటర్లతో తుది జాబితాను ప్రచురించటం జరిగిందని జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, నగర కమిషనర్ కీర్తీ చేకూరి, తెనాలి సబ్‌కలెక్టర్ ప్రఖర్‌జైన్, డిఆర్ఓ కె.చంద్రశేఖరరావుతో కలసి ఓటర్ల జాబితా స్పెషల్ సమ్మరీ రివిజన్ 2024పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆప్ నుండి డాక్టర్ టి.సేవాకుమార్, బిఎస్‌పి నుండి సిహెచ్.వాసు, బిజెపి నుండి ఆర్.భాస్కరరావు, సిపిఐ(యం) నుండి వై.కష్ణకాంత్ , కాంగ్రెస్ నుండి బి.సునీల్, టిడిపి నుండి కె.శివరా మయ్య, వైసిపి నుండి ఎ.జోసఫ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎస్ఎస్ఆర్ 2024 ప్రిరివిజన్ కార్యక్రమాల్లో భాగంగా ప్రారంభం నుండి ఇప్పటి వరకూ చేపట్టిన కార్యక్రమాలను కలెక్టర్ వివరించారు. జిల్లాలో ఓటర్ల జాబితాను రూపొంది ంచటానికి రాజకీయ పార్టీలు అందించిన సహకారానికి ధన్యవాదాలు తెలిపారు. సాధారణ ఎన్నికలు-2024 ప్రశాంతంగా జరిగేలా రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని కోరారు. అనంతరం తుది ఓటర్ల జాబితా ప్రింట్ కాపీలు, సీడీలను కలెక్టర్ పార్టీల ప్రతినిధులకు అందించారు. సమావేశంలో ఈఆర్వోలు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఎ. రవిందరరావు, లక్ష్మీకుమారి, ఆర్డీవో శ్రీఖర్, నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ కె.లక్ష్మి శివజ్యోతి, డీఆర్డీఏ పీడీ హరిహరనాథ్, ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ శిరీషా పాల్గొన్నారు.

కార్మికుడి కుటుంబానికి పరిహారం

ప్రజారోగ్య సిబ్బందికి షోకాజులు

కార్మికుని కుటంబ సభ్యులకు చెక్ అందచేస్తున్న కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు

కార్మికులకు అందాల్సిన పరిహారాలు అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ప్రజారోగ్య శాఖ సీనియర్ అసిస్టెంట్, సూపరింటెండెంట్‌కు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి తెలిపారు. ఇటీవల మరణించిన పలువురు ప్రజారోగ్య, ఇంజినీరింగ్ విభాగ కార్మికుల కుటుంబ సభ్యులకు ఎక్స్ గ్రేషియా డిడిలను సోమవారం కమిషనర్ చాంబర్‌లో అందించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన ప్రజారోగ్య కార్మికులు కగ్గా నాగేశ్వరరావు కుటుంబ సభ్యులకు ఎక్స్‌గ్రేషియా రూ.5 లక్షలు అందించాల్సి ఉందని, మరణించిన నాగేశ్వరరావుకి సంబందించి ఎఫ్.ఐ.ఆర్., పోస్ట్ మార్టం రిపోర్ట్ ఉన్నప్పటికీ, సాదారణ మరణంగా ఫైల్ తయారు చేసిన ప్రజారోగ్య విభాగం సీనియర్ అసిస్టెంట్ పి.వెంకట్రావు, సూపరిండెంట్ పి.నమ్రత్ కుమార్‌కు షోకాజ్ నోటీసు జారీ చేయాలని ఆదేశించారు. సాదారణ మరణంగా ఫైల్ సిద్ధం చేయటం వల్ల కార్మికులకు ఇన్సూరెన్స్ చేసిన రూ.10 లక్షలు కూడా అందేవి కాదన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా జిఎంసిలో విధులు నిర్వహిస్తున్న ఔట్సోర్సింగ్ కార్మికులకు పిఎం సురక్ష భీమాయోజన, పిఎం జీవన జ్యోతి భీమాయోజన, గ్రూప్ పర్సనల్ యాక్సిడెంట్ భీమా పాలసీలకు జిఎంసి నుండే వార్షిక ప్రీమియం చెల్లించడం జరుగుతుందన్నారు. ఆయా పాలసీల ద్వారా కార్మికులు ప్రమాదవశాత్తు మతి చెందితే రూ.10 లక్షలు, జిఎంసి నుండి మరో రూ.5 లక్షలు అందుతాయన్నారు.

అంబేద్కర్ స్మృతి వనంపై విమర్శలు తగవు

ప్రజాశక్తి-గుంటూరుజిల్లా ప్రతినిధి

విజయవాడలో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహావిష్కరణపై టిడిపి నాయకులు లేనిపోని అభాండాలు మోపడం తగదని జాతీయ బిసి సంక్షేమ సంఘం బిసి రాష్ట్ర యువజన అధ్యక్షుడు గూడూరు నాని ముదిరాజ్ అన్నారు. గుంటూరులోని లాడ్జి సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహం ఎదుట వారు నిరసన తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రూ.405కోట్లతో భారీ విగ్రహం, అంబేద్కర్ జీవితచరిత్రపై మ్యూజియం, స్మృతి వనం, లైబ్రరీ ఏర్పాటు చేసి భారీ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తుంటే చూసి ఓర్వలేక టిడిపి నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. దళితుల అభ్యున్నతికి సిఎం జగన్ ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశారని కానీ గత ప్రభుత్వాలు అమలు చేసిన అరకొర పథకాలే గొప్పవిగా టిడిపి నాయకులు ప్రచారం చేయడం దారుణం అన్నారు. పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి, ఇల్లు కట్టి ఇస్తుంటే, కోర్టు లో కేసులు వేసి అడ్డుపడుతూ చంద్రబాబు, లోకేష్ ఇప్పటికే ప్రజా విశ్వాసం కోల్పోయారని అన్నారు.

మంచి అలవాట్లతో సుఖమయ జీవనం

ప్రజాశక్తి - ఎఎన్‌యు

నేటి ఆధునిక కాలంలో ఆహారపు అలవాట్లలో కూడా అనేక మార్పులు వచ్చాయని, వాటిని సరైన పద్ధతిలో వినియోగించుకుంటే మంచి ఫలితాలు ఉంటాయని ఏఎన్‌యు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ అన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని సైన్స్ కళాశాల లో ఉన్న ఫుడ్ సైన్స్ న్యూట్రిషన్ అండ్ డైటిక్స్ విభాగం ఆహార విశ్లేషణ అనే అంశంపై జాతీయస్థాయి వర్క్ షాప్ ం నిర్వహించింది. ఈ వర్క్ షాప్ కు విభాగాధిపతి, వర్క్ షాప్ డైరెక్టర్ డాక్టర్ కె.వి శాంతి శ్రీ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న వీసీ ప్రొఫెసర్ పి. రాజశేఖర్ మాట్లాడుతూ పురాతన కాలం నుండి ఆధునిక కాలం వరకు ఆహారపు అలవాట్లలో ఎన్నో మార్పులు సంభవించాయన్నారు. ఆహారపు అలవాట్లతో మెరుగైన జీవన విధానం అలవర్చుకునే వీలును ప్రతి ఒక్కరు అనుసరించాలని సూచించారు. డాక్టర్ శాంతి శ్రీ వర్క్ షాప్ ఉద్దేశాలను, వివరించారు. ఈ వర్క్ షాప్ లో ప్రొఫెసర్ ఏ. మట్టారెడ్డి కీలక ఉపన్యాసకులుగా పాల్గొన్నారు.

కార్పొరేటుకు దీటుగా ప్రభుత్వ రంగం

ప్రజాశక్తి - చేబ్రోలు :నారాకోడూరు జడ్‌పిహెచ్‌స్కూలు 8వ తరగతి విద్యార్థులకు ఉచితంగా ట్యాబులు పంపిణీ చేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం ఏడుకొండలు సోమవారం తెలిపారు. మండల విద్యాధికారులు ఏ వి హెచ్ ప్రసాద్, ఆర్ సుబ్బారావు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు.

వాలంటీర్ల నియామకానికి దరఖాస్తులు

ప్రజాశక్తి పొన్నూరు రూరల్ :మండలంలో న్యాయసేవాధికార పరిధిలో తమ సేవలను అందించేందుకు పారా లీగల్ వాలంటీర్ల నియా మకం చేపడుతున్నట్లు మండల న్యాయ సేవాధికార సంస్థ ఇన్చార్జ్ చైర్మన్ పి రమాదేవి తెలిపారు. కనీసం పదో తరగతి పాస్ అయి ఉండి సేవా కార్యక్రమాల్లో ఆసక్తి కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా ఆమె కోరారు. ఎటువంటి లాభాపేక్ష లేకుండా ఆసక్తి కలిగిన వారు పూర్తి వివరాలతో ఆధార్ కార్డు, పదవ తరగతి పాస్ అయిన సర్టిఫికెట్ డూప్లికేట్ కాఫీలతో ఈ-మెయిల్ ఐడి మరియు ఫోన్ నెంబర్లను జతచేసి ఫిబ్రవరి 6వ తేదీలోగా తమ బయోడేటాను మండల న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయంలో అంద చేయవలసిందిగా ఆమె కోరారు. మరిన్ని వివరాలకు 9290431326 సంప్రదించాలన్నారు.

విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ

ప్రజాశక్తి-తెనాలిరూరల్ :ప్రత్యేక అవసరాలు ఉన్న విద్యార్థుల సమగ్ర విద్య కోసం ప్రభుత్వం అందజేస్తున్న విద్యావసరాల్లో భాగంగా చైల్డ్ విత్ స్పెషల్ నీడ్స్ (సిడబ్ల్యుఎస్ఎన్) విద్యార్థులకు సోమవారం ట్యాబ్స్ పంపిణీ చేసినట్లు మండల విద్యాధికారి డాక్టర్ ఎం లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. స్థానిక కొత్తపేట విద్యాశాఖ కార్యాలయంలో ఖాజీపేట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో వినికిడి లోపంతో పదవతరగతి చదువుతున్న విద్యార్థి కె నాగేంద్ర వరుణ్, తెనాలి గంగానమ్మపేటలోని తోటకూర సుబ్బారావు మున్సిపల్ పాఠశాలలో ట్యాబ్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు ఉన్న బాలాజీరావుపేట భవిత సెంటర్లోని విద్యార్థులకు సహాయ పరికరాలు, బోధనాభ్యాసన సామాగ్రి, ఎస్కార్ట్ అలవెన్సులు అందజేసిన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో భవిత సెంటర్ ఉపాధ్యాయులు వై రాజకుమారి, డి సునీత పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్ర కిట్లు పంపిణీ

ప్రజాశక్తి - చేబ్రోలు: మండలం తరపున నియోజకవర్గస్థాయిలో ఆడుదాం ఆంధ్ర క్రీడల పోటీలలో ఆడేందుకు ఎంపికైన చేబ్రోలు సెయింట్ మేరీస్ ఉమెన్స్ కాలేజీ బాలికల జట్టుకు క్రికెట్ కిట్‌లను చేబ్రోలు మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం క్రికెట్ కిట్లను అందజేసిన మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి బాబురావు తదితరులు అందజేశారు.

నేడు 'విద్య- ప్రాధాన్యం' సదస్సు

ప్రజాశక్తి పొన్నూరు రూరల్ :విద్యార్థులకు ప్రస్తుత సమాజంలో విద్యా - ప్రాధాన్యత అంశంపై మోటివేషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు పాములపాటి అమరేంద్రనాథ్ సోమవారం తెలిపారు. స్థానిక పిబిఎన్ కళాశాలలో మంగళవారం ఉదయం నిర్వహించే కార్యక్రమాన్ని విద్యార్థలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమంలో పిబిఎన్ కళాశాల పూర్వ విద్యార్థి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ముఖ్య అతిధిగా పాల్గొంటారని తెలిపారు.

దుస్తేను మృతికి సిపిఎం నివాళి

ప్రజాశక్తి - తుళ్లూరు

పాతతరం కమ్యూనిస్టు నాయకులు వడ్డమాను గ్రామానికి చెందిన వనమా దుస్తేను (82) అనారోగ్యం తో ఆదివారం రాత్రి కన్నుమూశారు. దుస్తేను మృతదేహానికి సిపిఎం రాజధాని డివిజన్ కమిటి కార్యదర్శి ఎం రవి, తుళ్లూరు శాఖా కార్యదర్శి పేరం బాబురావు, పి రాఘవులు, దార్ల శ్రీనివాసరావు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. దుస్తేను అంత్యక్రియలు సోమవారం జరిగాయి.

నేటి నుండి అన్న క్యాంటీన్ ప్రారంభం

ప్రజాశక్తి దుగ్గిరాల :టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా మండల కేంద్రంలోని రైలుపేటలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద అన్న క్యాంటీన్ ప్రారంభించ నున్నట్లు టిడిపి వాణిజ్య విభాగ రాష్ట్ర కార్యదర్శి గూడూరు వెంకటరావు తెలిపారు. నారా లోకేష్ సహకారంతో పేద లందరికీ ఉచితంగా భోజనాన్ని అందించనున్నారు. నియో జకవర్గంలో ఇప్పటివరకు మంగళగిరి తాడేపల్లిలలో అన్న క్యాంటీన్లో దిగ్విజయంగా నిర్వహిస్తున్నారు. ఇది మూడవది. మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమానికి టిడిపి జనసేన కార్యకర్తలు అందరూ హాజరు కావాలని ఆయన కోరారు.

లోకేష్‌కు వినూత్నంగా జన్మదిన శుభాకాంక్షలు

ప్రజాశక్తి - తుళ్లూరు

కేక్ కట్ చేస్తున్న పులి చిన్నా

నారా లోకేష్ జన్మ దిన వేడుకలను సోమ వారం వినూత్నంగా నిర్వహించారు. టిడిపి నాయకులు పులి చిన్నా, కార్య కర్తలు లోకేష్ జన్మ దినాన్ని ఒక రోజు ముందుగా తాళ్లాయ పాలెం పుష్కర ఘాట్ సమీపంలో కృష్ణానదిలో 100 అడుగుల లోకేష్ కటౌట్‌ను ఏర్పాటు చేశారు. పడవలపై నదిలో కలియ తిరుగుతూ లోకేష్‌కు మంచి జరగాలని కోరుకున్నారు. అనంతరం చిన్నా కేక్ కట్ చేశారు.

జోడో యాత్రను ఆపాలని బిజెపి ప్రయత్నం

ప్రజాశక్తి పొన్నూరు రూరల్

రోజురోజుకూ ప్రజా మద్దతు కూడగట్టుకుంటున్న రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రను ఆపాలని చూస్తున్న బిజెపి అంతం మొదలయిందని పొన్నూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కా రవీంద్రనాథ్ అన్నారు. భారత్ జోడో న్యాయ్ యాత్ర అస్సాం రాష్ట్రంలో అడుగిడిననాటి నుండి దాడులకు తెగబడుతున్న తీరును ఖండిస్తూ సోమవారం పొన్నూరులో మీడియాతో మాట్లాడారు. దేశవ్యాప్తంగా ప్రజా మద్దతు కోల్పోతున్న అధికార బిజెపి ప్రతిపక్షాలపై దాడులు చేస్తుందని, పిసిసి అధ్యక్షులు భూపేన్ కుమార్ బోరా పై దాడికి తెగబడిన బిజెపి ప్రభుత్వ అప్రజాస్వామిక తీరును ప్రజాస్వామ్య వాదులంతా ముక్తకంఠ ంతో ఖండించాలని, గాయపడిన పిసిసి అధ్యక్షులను కలిసేప్రయత్నం చేసిన రాహుల్ గాంధీ ని నిలువరించడం హిమంతా బిస్వా శర్మ నియంత పోకడలను తెలియజేస్తుం దన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చలికొండ రవిబాబు, రైతు నాయకులు కాకుమాను సంపంగెరావు, యువజన కాంగ్రెస్ రేవంత్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలోకి తుమ్మలపాలెం సర్పంచ్

అదేబాటలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు

ప్రజాశక్తి - ప్రత్తిపాడు :టిడిపి పార్టీకి చెందిన తుమ్మలపాలెం సర్పంచ్ చల్లా నాగ మల్లేశ్వరి, ఉపసర్పంచ్ మామిడి హేమిమా, 8మంది వార్డు సభ్యులు, పలువురునాయకులు సోమవారం కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి కార్యాలయంలో వారికి ప్రత్తిపాడు నియోజకవర్గ సమన్వయకర్త బలసాని కిరణ్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో చేరారు. అనం తరం వారిని బలసాని కిరణ్ కుమార్ శాలువాతో సత్కరిం చారు. కార్యక్రమంలో ఎంపీపీపీ అన్నమ్మ - చెంచు రామరావు , తుమ్మలపాలెం గ్రామ పార్టీ ప్రెసిడెంట్ జమ్ముల వీరభద్ర రావు, పత్తిపాడు జేసిఎస్ కన్వీనర్ లక్ష్మా రెడ్డి, ప్రత్తిపాడు వైస్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర రెడ్డి , మాజీ ఎంపీటీసీ మహేంద్ర , పోతురాజు పూర్ణ చంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ స్పందనకు 213 అర్జీలు

ప్రజాశక్తి-గుంటూరు

ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందనలో ప్రజలు అందించిన ఫిర్యాదులను సకాలంలో, నాణ్యతగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, జేసీ జి.రాజకుమారి, డీఆర్ఓ కే.చంద్రశేఖరరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు రవీంద్రరావు, కే.స్వాతి , ఆర్డీఓ పి.శ్రీఖర్ వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి 213 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి అందిన స్పందన అర్జీలను నిర్ణీత గడువులోగా నాణ్యతగా పరిష్కరించాలన్నారు. పరిష్కరించిన ఫిర్యాదులు తిరిగి రీఓపెన్ కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. రీఓపెన్ అయిన పిటీషన్లను క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే సంబంధిత అధికారులు పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వేణుగోపాల్, ఎస్సీ వెల్ఫేర్ డిడి మధుసూధనరావు, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్.వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్

వర్సిటీలో ఎపి లాసెట్, పీజీ లాకోర్సులకు స్పాట్ అడ్మిషన్లు

ప్రజాశక్తి - ఏఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఆర్ట్స్ కళాశాలలోని లా కోర్సులకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ప్రవేశాల సంచాలకులు డాక్టర్ జి. అనిత సోమవారం తెలిపారు. పీజీ లా సెట్ ద్వారా రెండేళ్ల ఎల్ఎల్ఎం కోర్సు, ఏపీ లాసెట్ ద్వారా ఐదేళ్ల ఎల్.ఎల్.బి కోర్సుల్లో ప్రవేశాలు ఉంటాయని ఆమె తెలిపారు. లా సెట్‌కు సంబంధించి ఉన్నత విద్యా మండలి సూచించిన నిబంధనల మేరకు ప్రవేశాలు కల్పిస్తున్నామని, ఆయా కోర్సుల్లో ఖాళీగా ఉన్న సీట్లకు మాత్రమే ప్రవేశాలు ఉంటాయన్నారు. అర్హులైన అభ్యర్థులు ఈనెల 23వ తేదీ నుంచి 26వ తేదీ వరకు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో పీజీ అడ్మిషన్ల కార్యాలయంను సంప్రదించాలని సూచించారు. పూర్తి వివరాలకు ఏఎన్‌యు వెబ్‌సైట్‌ను సంప్రదించాలని డాక్టర్ అనిత తెలియజేశారు.

వై.వి.ఆంజనేయులుకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు

ఘనంగా వైవి ఆంజనేయులు పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-గుంటూరు

ఎన్నో విద్యా సంస్థలు స్థాపించి, పేద విద్యార్థులకు ఉన్నత విద్య అందుబాటులోకి తెచ్చిన విద్యా ప్రదాత, చలపతి విద్యా సంస్థల అధినేత యలమంచిలి వీరాంజనేయులు 66వ జన్మదిన వేడుకలు లాంలోని చలపతి ఫార్మసీ కాలేజి ప్రాంగణంలో విద్యార్థుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నాదెండ్ల రామారావు మాట్లాడుతూ 2004లో కళాశాల స్థాపించిన నాటి నుండి ఎదిగిన తీరును వివరించారు. అనంతరం అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేశారు. అనంతరం వైవి.ఆంజనేయులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

గుంటూరులో కరపత్రం ఆవిష్కరిస్తున్న నాయకులు, కార్యకర్తలు

రజకుల సమస్యలపై 29న రాష్ట్ర సదస్సు

ప్రజాశక్తి-గుంటూరు

రజకుల సంక్షేమం-అభివృద్ధి పట్ల అధికార వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యం వైఖరికి వ్యతిరేకంగా ఈనెల 29న తాడేపల్లిలో జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రజకవృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లభాపురం వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక బృందావన్‌గార్డెన్స్‌లో రాష్ట్ర సదస్సు కరపత్రం ఆవిష్కరించారు. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రజకులపై గ్రామ బహిష్కరణలు కొనసాగుతున్నాయని, రక్షణ లేదన్నారు. రజకులకు సామాజిక రక్షణ చట్టం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్భాటంగా ప్రారంభించిన రజక అభివృద్ధి సంక్షేమ కార్పొరేషన్ కేవలం వైసిపి పార్టీకి రాజకీయ పదవులు కట్టబెట్టడానికే ఉపయోగపడిందని, ఆ కార్పొరేషన్ వల్ల రజకులకు ఒక్కరికీ ప్రయోజనం చేకూరలేదన్నారు. ధోబీ కాంట్రాక్టులు రజకేతరులకు ఇస్తూ రజకుల్ని కూలీలుగా మారుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 50 ఏళ్ల దాటిన రజక వృత్తిదారులకు పింఛన్లు ఇవ్వాలని జిల్లా సహాయ కార్యదర్శి బొజ్జ సుబ్బారావు కోరారు. కార్యక్రమంలో అపార్ట్‌మెంట్ వాచ్‌మెన్ కం ఇస్త్రీదారుల సంఘం జిల్లా కార్యదర్శి పాగోలు శ్రీనివాసరావు, యం.వెంకటనర్సయ్య, వి.చిన్న కొండయ్య, పి.రాంబాబు, ఎ.సాంబశివరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి -తెనాలి

వైసిపి పాలనలో రజకుల సంక్షేమానికి చేసింది శూన్యమని, రజక సంఘాలపై ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిరసనగా 29న తాడేపల్లిలో జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని ఏపీ రజక వృత్తిదారుల సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి వి. వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. స్థానిక మారిస్ పేట రజక కాలనీలో సోమవారం ఫణిదపు కోటేశ్వరరావు అధ్యక్షతన సమావేశంలో ఆయన మాట్లాడారు. రజకులు చేతి వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నప్పటికీ వారికి ప్రభుత్వ పరంగా ఎలాంటి ప్రోత్సాహకాలు లభించడం లేదన్నారు. రజకులపై దాడులు, సామాజిక బహిష్కరణ వంటి వేధింపులు కొనసాగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి బొజ్జ సుబ్బారావు, అపార్ట్మెంట్ వాచ్మెన్- కం- ఇస్త్రీదారుల సంఘం జిల్లా కార్యదర్శి పాగోలు శ్రీనివాసరావు ప్రసంగిం చారు. ఈ సందర్భంగా తెనాలి పట్టణ కమిటీ అధ్యక్ష కార్యదర్శులుగా చెరుకూరి బుచ్చిబాబు , ఫణిదపు కోటేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా నెప్పల్లె వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శిగా నీలం శ్రీనివాసరావు, కోశాధికారిగా మక్కిన నాగమల్లేశ్వరరావు తో పాటు మరో 13 మంది సభ్యులతో నూతన కమిటీని ఎన్నుకున్నారు. రాష్ట్ర మహాసభ కరపత్రాన్ని ఆవిష్కరించారు.

తెనాలి సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేశ్వరరావు

అట్రాసిటీ కేసులో పరిహారం విడుదల చేయాలి

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుకు సంబంధించి ప్రభుత్వం మంజూరు చేసిన నష్టపరిహారాన్ని విడుదల చేయాలని రాజుపాలెం మండలం, మొక్కపాడుకు చెందిన యం.వెంకటేశ్వర్లు స్పందనలో అర్జీ అందజేశాడు. కేసు నమోదైనప్పుడు రూ.50వేలు ఇచ్చారని, రెండో దఫాలో రూ.1 లక్ష మంజూరు అయ్యిందన్నారు. గతేడాది 9వ నెలలోనే సదరు నిధులు మంజూరు అయినా తనకు జమ కాలేదన్నారు. కలెక్టర్ కార్యాలయం చుట్టూ అనేకసార్లు తిరుగుతున్నా అదిగో ఇదిగో అంటూ తిప్పుకుంటున్నారని తెలిపారు. కలెక్టర్ ఆఫీసు సి-సెక్షన్‌లో సురేష్ ఉద్యోగిని పలుమార్లు కలిశానని చెప్పారు. వారంలో క్లియర్ చేస్తామని రెండు నెలల క్రితం చెప్పారని, కానీ తనకు మాత్రం జమ కాలేద న్నారు. ఇప్పుడు బడ్జెట్ లేదు, వచ్చినప్పుడు వేస్తామని చెబుతున్నారని వాపోయారు. కావున తనకు రావాల్సిన నిధులు విడుదల చేయాలని అధికారుల్ని కోరారు.

జిఎంసి స్పందనకు 37 అర్జీలు

ప్రజాశక్తి-గుంటూరు

స్పందనలో ప్రజల నుండి అందే ఫిర్యాదులను కేటగిరి వారిగా విభజించి, నిర్దేశిత గడువులోగా పరిష్కారం చేయాలని, అర్జీలు రీఓపెన్ అయితే విభాగాదిపతే నేరుగా పరిశీలించాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి తెలిపారు. సోమవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ హాల్లో స్పందన నిర్వహించారు. తొలుత గత వారం అందిన ఫిర్యాదులపై కమిషనర్ సమీక్షించారు. అనంతరం నిర్వహించిన స్పందనలో పట్టణ ప్రణాళిక విభాగం 10, ఇంజినీరింగ్ విభాగం 17, రెవెన్యూ విభాగం 3, ప్రజారోగ్య విభాగం 5, ఉపా సెల్ విభాగం 1, అకౌంట్స్ విభాగం 1 ఫిర్యాదు అందాయి. కార్యక్రమంలో అదనపు కమిషనర్ కె.లక్ష్మీశివజ్యోతి, డిప్యూటీ కమిషనర్లు సిహెచ్.శ్రీనివాస్, బి.శ్రీనివాసరావు, ఎస్ఈ (ఎఫ్ఎసి) సుందర్రామిరెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, సిఎంఓహెచ్ డాక్టర్ డి.ఆషా, మేనేజర్ శివన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న కమిషనర్

ఫార్మాసిస్టుల పాత్ర కీలకం

ప్రజాశక్తి-గుంటూరుజిల్లా ప్రతినిధి

ప్రజల ఆరోగ్య పరిరక్షణ లో ఫార్మాసిస్టుల పాత్ర ఎంతో ముఖ్యమైందని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ అన్నారు. సోమవారం శుశ్రుత హాలులో ఏపీ ఫార్మసీ కౌన్సిల్ ఆధ్వర్యం లో ఫార్మసిస్టులకు అవగాహనా సదస్సు నిర్వహించారు. వైద్య ఆరోగ్య శాఖ లో ఫార్మాసిస్టుల పాత్ర ముఖ్యమైందని వైద్యుల తర్వాత ఫార్మసిస్టులు మాత్రమే రోగికి మందుల పై అవగాహన ఉంటుందని డాక్టర్ కిరణ్ కుమార్ చెప్పారు. మారుతున్న కాలం లో అవసరానికి అనుగుణంగా మందుల తయారీ వినియోగం విపరీతంగా పెరిగిపోయిందని ఆయన అన్నారు. రోగికి మందులు సకాలంలో ఇవ్వకపోతే ప్రాణాలు పోయే పరిస్థితి ఏర్పడుతోందని ఆయన చెప్పారు. ఈ విషయం లో మంచి, చెడు రెండు ఉంటాయని ఆయన అన్నారు. రోగులు ఎక్కువగా స్టెరాయిడ్స్ తీసుకోవడం వల్ల కిడ్నీ లు దెబ్బ తినే ప్రమాదం ఉందని, ఫార్మాసిస్టుల సలహాలు తప్పకుండా తీసుకోవాలని ఆయన అన్నారు. రోగులకు మందులను సకాలంలో, సమపాళ్లలో అందేవిధంగా ఫార్మాసిస్టులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏపీ ఫార్మసీ కౌన్సిల్ రిజిస్ట్రార్ డాక్టర్ యమ విలియం కారి. ఫార్మసీ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ యస్ ఎల్ యాన్ ప్రసాద్ రెడ్డి, సభ్యులు బి రాజశేఖర్ రెడ్డి, జి దుర్గ ప్రసాద్క, కె రవీంద్ర రెడ్డి స్వీనర్ డాక్టర్ పులిపాటి సౌజన్య , రాధారాణి పాల్గొన్నారు.

ఎన్నికల నోడల్ అధికారులతో కలెక్టర్ సమావేశం

ప్రజాశక్తి-గుంటూరు

ఎన్నికల విధులకు సంబంధించిన నోడల్ అధికారులు ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలు ఆకళింపు చేసుకొని, ఎన్నికలు సజావుగా నిర్వహించటానికి కృషి చేయాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎం.వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం డీఆర్సీ సమావేశ మందిరంలో సాధారణ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఏర్పాటు చేసిన 16 మంది నోడల్ అధికారులతో, వారి సిబ్బందితో ఎన్నికల నిర్వహణలో నోడల్ అధికారులు నిర్వహించవలసిన బాధ్యతలపై సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ కొరకు ఏర్పాటు చేసిన మ్యాన్ పవర్ మేనేజ్మెంట్, ట్రైనింగ్ మేనేజ్మెంట్, మెటీరియల్ మేనేజ్మెంట్, ట్రాన్స్ పోర్ట్ మేనేజ్మెంట్ , కంప్యూటరైజేషన్ , సైబర్ సెక్యూరిటి , స్వీప్ యాక్టివిటీ , లా అండ్ ఆర్డర్ , సెక్యూరిటి ప్లాన్ , ఈవియం మేనేజ్మెంట్ , మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ , ఎక్స్పెండిచర్ మానిటరింగ్ , బ్యాలెట్ పేపర్ / పోస్టల్ బ్యాలెట్ , మీడియా మేనేజ్మెంట్ , కమ్యూనికేషన్ ప్లాన్ , ఎలక్టోరల్ రోల్ , కంప్లయింట్ రెడ్రసల్ అండ్ ఓటర్స్ హెల్ప్ లైన్ మరియు అబ్జర్వర్ మేనేజ్మెంట్ టీములకు నియమించిన నోడల్ అధికారులు, సపోర్టింగ్ స్టాఫ్ ఎన్నికల నియమావళిని పూర్తిగా చదివి వాటిపై అవగాహన పెంచుకొని ఎన్నికల విధులు నిర్వహించాల్సి వుంటుందని సూచించడం జరిగింది.

ఉర్దూ ప్రాథమిక పాఠశాలలో డివై తనిఖీ

ప్రజాశక్తి-తాడికొండ : మండలంలోని పాములపాడు మండల పరిషత్ ఉర్దూ ప్రాథమిక పాఠశాలను ఉర్దూ పాఠశాలల ఉపతనిఖీ అధికారి ఎం.డి.ఖాసిం సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల సామర్థ్యాలు, పాఠశాల రికార్డులు పరిశీలించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలోని విద్యార్థులందరికీ ఐడి కార్డులు, టై, ప్రోగ్రెస్ కార్డులు ఇవ్వటంపై ప్రధానోపాధ్యాయుడు ఎండి.గౌస్, ఉపాధ్యాయుడు ఎండి. ఇబ్రహీంను అభినందించారు. ఉర్దూ కవులు, జాతీయ నాయకులు చిత్ర పటాలను అందంగా తీర్చిదిద్దటం బాగుందన్నారు. వెనుకబడిన విద్యా ర్థుల కోసం ప్రత్యేక తరగతులు నిర్వ హించటం అభినందనీయం అని చెప్పారు.

ప్రోగ్రెస్ కార్డులు చూపిస్తున్న విద్యార్థులు